జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 273 విశాఖపట్నం | శనివారం 19 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన జగన్



అమరావతి,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. నిరుద్యోగులకు అండగా ఉండేలా మరిన్ని ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుటారు. 2021-22 ఏడాదికి సంబంధించిన జాబ్ క్యాలెండర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "దేవుని దయతో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. 2021-22 ఏడాదికి 10,143 ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అత్యంత పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు ఉంటాయి. అవినీతి, వివక్షకు తావులేకుండా మెరిట్ ఆధారంగా ఉద్యోగాల భర్తీ జరుగుతుంది. అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోపే లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. ఒకేసారి లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా 2.50లక్షలకు పైగా నిరుద్యోగులను భాగస్వామ్యం చేశాం. ఏపీలో ఇప్పటివరకు 6,03,756 ఉద్యోగాలు భర్తీ చేశాం. దళారీ వ్యవస్థ లేకుండా ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మినిమమ్ టైం స్కేల్‌తో కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు పెంచాం. 51,387 మంది ఆర్టీసీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాం. ప్రత్యేక హోదాపై కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే ఉన్నాం. ప్యాకేజీ, ఓటుకు కోట్లు కేసు కోసం చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారు. గత ప్రభుత్వం మాటలతో భ్రమ కల్పించిన విషయం అందరికీ తెలుసు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా సంక్షేమం, అభివృద్ధి ఆగలేదు. ప్రభుత్వ ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నాం. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి. రైతులకు అండగా గ్రామాల్లో ఆర్బీకేలు నిలిచాయి. గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలను రాబోతున్నాయి. గ్రామాల అభివృద్ధి ఉద్యోగ విప్లవానికి నాంది పలుకుతుంది" అని అన్నారు.



# కర్ఫ్యూ వేళల సడలింపు

తాడేపల్లి,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కట్టడికి విధించిన కర్ఫ్యూ వేళల్లో ప్రభుత్వం సడలింపులు చేసింది. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సడలింపులు అమల్లో ఉంటాయని తెలిపింది. కోవిడ్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కర్ఫ్యూ వేళల్లో సడలింపులు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూన్ 21 నుంచి 30 వరకు సడలింపులు అమల్లో ఉంటాయని తెలిపింది. అయితే సాయంత్రం 5 గంటల వరకే దుకాణాలకు అనుమతి ఇస్తుండగా.. తూర్పు గోదావరి జిల్లాలో మాత్రం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే సడలింపు ఇచ్చారు. కోవిడ్ పాజిటివిటీ రేటు ఎక్కువగా ఉన్నందున ఈ జిల్లాలో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే సడలింపు ఇచ్చారు. ఇక ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పని చేస్తాయని తెలిపారు. ఉద్యోగులు అందరూ కార్యాలయాలకు వచ్చేలా మార్పులు చేశారు.

# ఐదేళ్ల లోపు చిన్నారుల తల్లులకు వ్యాక్సినేషన్ డ్రైవ్

## వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్



అమరావతి,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: ఐదేళ్ల లోపు చిన్నారుల తల్లులకు ఆదివారం వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడుతున్నామని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. థర్డ్ వేవ్‌పై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ నెలాఖరుకు 12 వేల ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, 10 వేల డి టైప్ సిలిండర్లు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఏపీలో 113 ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్ల నిర్మాణానికి టెండర్లు ఫైనల్ చేశామని పేర్కొన్నారు. థర్డ్‌వేవ్ హెచ్చరికల నేపథ్యంలో 6151 ఆక్సిజన్, ఐసీయూ బెడ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని సింఘాల్ తెలిపారు.రాష్ట్రంలో కోవిడ్ కేసులు తగ్గుముఖం పడుతున్నాయని సింఘాల్ తెలిపారు. ఈనెల 21 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సడలింపులు ఇచ్చామని.. తూర్పుగోదావరి జిల్లాలో కరోనా ఉధృతి నేపథ్యంలో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే సడలింపు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 400 ఆస్పత్రుల్లో కోవిడ్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో 70 శాతం మందికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నామని సింఘాల్ వెల్లడించారు.

# ఏపీ శాసన మండలి ప్రొటెం స్పీకర్‌గా విఠపు బాలసుబ్రహ్మణ్యం

## సీఎం వైఎస్ జగన్ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన గవర్నర్



అమరావతి,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రొటెం స్పీకర్‌గా విఠపు బాలసుబ్రహ్మణ్యం నియామకం ఖరారైంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాదనకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ శుక్రవారం ఆమోదం తెలిపారు. కాగా, గవర్నర్ కోటా కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లకు కూడా గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపిన సంగతి విదితమే. దీంతో కొత్తగా లేళ్ల అప్పిరెడ్డి (గుంటూరు), ఆర్వీ రమేష్‌కుమార్ (వైఎస్సార్ కడప), మోషేన్‌రాజు (పశ్చిమ గోదావరి), తోట త్రిమూర్తులు (తూర్పు గోదావరి) ఎమ్మెల్సీలుగా మండలిలో అడుగుపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్ నియామకానికి గవర్నర్ ఆమోదం తెలిపారు.

# ఆయన దగ్గర పదేళ్లు పని చేశా: సీజేఐ ఎన్వీ రమణ



కర్నూలు,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వారి భక్తుడిగా సంవత్సరంలో రెండు మూడు సార్లు స్వామివారిని దర్శించుకుంటానని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. నేడు ఆయన శ్రీశైలంలో మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎన్వీ రమణ మీడియాతో మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. వృత్తి రీత్యా తాను ఈ ప్రాంతంలో న్యాయవాదిగా ఏరాసు అయ్యపురెడ్డి దగ్గర సుమారు పది సంవత్సరాలు పనిచేశానని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు.

# గతేడాది కరోనా మందు తయారుచేశా: ఆనందయ్య



చిత్తూరు,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి:గతేడాది కరోనా కోసం మందు తయారు చేశానని ఆనందయ్య మందు తయారీదారుడు ఆనందయ్య తెలిపారు. తిరుపతిలోని బాధితులకి ముందుగా మందును ఇవ్వడంతో చాలా మంది కరోనా నుంచి కోలుకున్నారని ఆనందయ్య పేర్కొన్నారు. దేశంలో ఒక్క కొవిడ్ పేషెంట్ లేకుండా చేయాలనుకున్నామని ఆనందయ్య అన్నారు. కంటి చుక్కల మందు ఇవ్వొద్దని ఎక్కడా చెప్పలేదని, తన దగ్గరకు వచ్చిన వారికి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారని ఆనందయ్య తెలిపారు. బయట వ్యక్తులు తయారు చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆనందయ్య కోరారు.

# ఏకతాటిపైకి వస్తే పీఠాధిపతిని ప్రకటిస్తాం: మంత్రి వెల్లంపల్లి



కడప,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: బ్రహ్మంగారి కుటుంబసభ్యులందరూ ఏకతాటిపైకి వస్తే పీఠాధిపతిని రేపే ప్రకటిస్తామని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. బ్రహ్మంగారి కుటుంబీకులతో పీఠాధిపతి నియామకంపై చర్చించామని ఆయన తెలిపారు. అందరిని ఐక్యమత్యంగా ఉండాలని చెప్పామని, అందరిలోనూ సానుకూలత కనపించిందని మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. మఠం ఖ్యాతిని కాపాడాలని వారికి చెప్పామన్నారు. (మిగతా 2లో..)

# అశోక్‌గజపతిరాజు జైలుకెళ్లడం తప్పదు:విజయసాయిరెడ్డి



విశాఖపట్నం,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: 'మాన్సాస్ ట్రస్ట్‌లో వందల ఎకరాలు కాజేసిన దొంగ అశోక్‌గజపతిరాజు' అంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అశోక్ గజపతిరాజుపై గతంలో ఫోర్జరీ కేసు కూడా ఉందని.. ఆయన జైలుకు వెళ్లడం తప్పదన్నారు. మాన్సాస్ ట్రస్ట్ తీర్పుపై అప్పీల్‌కు వెళ్తామని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. "భూకబ్జా వ్యవహారంలో టీడీపీ నేతలు తాత్కాలికంగా స్టే తెచ్చుకోగలిగారు. చేసిన తప్పులకు శిక్ష నుంచి మాత్రం తప్పుకోలేరు. ప్రభుత్వ భూములు ఆక్రమించినవారిని వదిలిపెట్టేది లేదని" ఎంపీ విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు.

**ఫ్రంట్ లైన్ వర్కర్లకు ఆనందయ్య మందు పంపిణీ**

కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వర్కర్లు ప్రాణాలకు తెగించి పనిచేశారని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఫ్రంట్ లైన్ వర్కర్లకు 'ఆనందయ్య మందు' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందయ్య మందు వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని తేలిందని చెప్పారు. తొలి దశలో 22వేల మంది ఫ్రంట్ లైన్ వర్కర్లకు అందించామని పేర్కొన్నారు. దేశంలోనే లేని విధంగా ఏపీలో కోవిడ్ కట్టడికి సీఎం చర్యలు చేపట్టారని విజయసాయిరెడ్డి అన్నారు.



# భూముల రీసర్వే ప్రక్రియ పై మంత్రి కొడాలి సమీక్ష

- రాష్ట్రంలో 51 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా భూముల రీసర్వే ప్రక్రియ
- గుడివాడ డివిజన్లో మెరకగూడెం ఎంపిక
- కోవిడ్ నిబంధనలను పాటిస్తూ రీసర్వే చేస్తున్నాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 18: రాష్ట్రంలోని 51 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా భూముల రీసర్వే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో భూముల రీసర్వే ప్రక్రియపై మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ రూరల్ మండలం మెరకగూడెం గ్రామంలో ఈ నెల 1 వ తేదీ నుండి పైలట్ ప్రాజెక్ట్ గా రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే చేపట్టిందన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా 51 గ్రామాల్లో 63,433 ఎకరాల్లో సర్వే జరుగుతోందన్నారు. అత్యంత వేగవంతంగా, పారదర్శకంగా, సులువుగా, వివాదరహితంగా భూ యజమానులకు భూ సేవలను అందిస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా వందేళ్ళ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆస్తికీ హామీతో కూడిన శాశ్వత హక్కు పత్రాన్ని ఇస్తామన్నారు. రాష్ట్రంలోని 17,500 గ్రామాలు, 110 పట్టణ ప్రాంతాల్లోని ప్లాట్ల రీసర్వే, యాజమాన్య హక్కులు నిర్ధారించబడతాయన్నారు. వైఎస్సార్ జగనన్న భూరక్ష - శాశ్వత భూ హక్కు పథకం ద్వారా చేసే సర్వేను అత్యంత ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో, కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి కొంత అనుభవం వచ్చిన తర్వాత ప్రతి మండలంలో ఒక గ్రామం చొప్పున 650 ఎకరాల్లో రీసర్వే ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం 51 గ్రామాల్లో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియలో భాగంగా డ్రోన్ ఇమేజెస్ ను ప్రింటింగ్ చేయడం జరిగిందన్నారు. సర్వే జరిగే గ్రామాల్లో సర్వే చేసే విధానంపై భూ యజమానులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ ఇమేజెస్ సహాయంతో భూమి పైకి వెళ్ళి భూ యజమానులు చూపించే సరిహద్దుల ఇమేజెస్ గుర్తించి మార్క్ చేస్తారన్నారు. ఆ తర్వాత



సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ఇమేజెస్ పై గుర్తించిన సరిహద్దుల ను మ్యాప్ గా మార్చి కొలతలను నమోదు చేస్తారన్నారు. ఈ ప్రక్రియలో అత్యంత ఖచ్చితమైన కొలతలు, విస్తీర్ణం వస్తాయన్నారు. ఇప్పటి వరకు అడంగల్ లో నమోదు చేసిన విస్తీర్ణం, దాన్ని చైన్ తో కొలతలు వేయడం వల్ల విస్తీర్ణాల్లో కొద్దిపాటి తేడాలు వచ్చేవన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ పూర్తయిన తర్వాత అటువంటి తేడాలకు అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వ ఖర్చులతో గ్రామాల్లో వారి అవసరాల మేరకు సర్వే రాళ్ళను సరఫరా చేసి వాటిని గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములకు ఏర్పాటు చేశామన్నారు. కోవిడ్ కేసులు తగ్గుముఖం పడుతున్నాయని, రీసర్వే ప్రక్రియ వేగవంతం కానుందని మంత్రి కొడాలి నాని చెప్పారు.

## సచివాలయ ఆర్ బి కె భవనాలను పరిశీలించిన:ఎంపీడీవో/సర్పంచ్



బెల్లంకొండ, జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు అయిన సచివాలయ రైతు భరోసా కేంద్రం వైయస్సార్ హెల్త్ క్లినిక్ పాల సేకరణ కేంద్రలను శుక్రవారం స్థానిక ఎంపిడిఓ. డీజే నాయక్ బెల్లంకొండ సర్పంచ్ గడ్డి పర్తి జ్యోతి సముద్రం సంయుక్తంగా పంచాయితీ పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించడం జరిగింది ఎంపీడీవో డీజే నాయక్ మాట్లాడుతూ బెల్లంకొండ పంచాయితీ పరిధిలో నిర్మిస్తున్న ప్రభుత్వ నూతన భవనాలు పురోగతి గా వేగవంతంగా నిర్మాణాలు చేసేందుకు మండల సర్పంచులు పూర్తి బాధ్యతలు తీసుకొని నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లతో మాట్లాడి గడువులోపు నిర్మాణాలను పూర్తిచేసే విధంగా చూడాలన్నారు ఈనెల 30వ తేదీ లోపు ఆయా కార్యాలయాల్లో సిబ్బంది ప్రవేశించి విధులు నిర్వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు రోజుకు రెండు మూడు గ్రామ పంచాయతీలను పరిశీలించి ఆ పంచాయితీలోని నూతన భవనాలను వాటి పనులను పరిశీలించడం జరుగుతుందని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులను సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు సర్పంచ్ గడ్డి పర్తి జ్యోతి సముద్ర మాట్లాడుతూ ఈ ప్రభుత్వ భవనాలు పంచాయతీ నిధుల ద్వారా ఈ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ఈ నిర్మాణాల్లో అవకతవకలు అలసత్వం చోటు చేసుకుంటే సహించేది లేదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ ఈ. సచివాలయ సిబ్బంది పంచాయితీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## పాపయపాలెంలో మలేరియా మహోత్సవ ర్యాలీ




బెల్లంకొండ,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పాపాయపాలెం గ్రామంలో శుక్రవారం మలేరియా మహోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మండల విస్తరణ అధికారి శిఖా సాంసన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే దోమల ద్వారా వచ్చే వ్యాధులను పారద్రోల వచ్చుఅన్నారు కీటక జనిత వ్యాధులను నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు మలేరియా వ్యాధి నిరోధక నినాదాలు ఇస్తూ ప్రజలు గ్రామంలో ఉన్న పురవీధులలో ఈ ప్రదర్శన నిర్వహించారు ప్రదర్శనలో ఫ్రైడే డ్రై డే పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య భద్రత ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామా పంచాయతీ కార్యదర్శి కె. సౌర్యమ్మ. ఆరోగ్య కార్యకర్త టి. రాధా లక్ష్మి. ఆషావర్కర్లు శ్రీదేవి. పద్మ. ఝాన్సీ. గ్రామ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## ఎస్సై యేసోబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు



చుండూరు/జూన్18(ప్రజాపాలన)చుండూరు ఎస్సై యేసోబు శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు, మీడియా వారు ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. అయన నిండు నూరేళ్లు ఆయుష్షు దేవుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పేదప్రజలకు న్యాయం చేయాలనే ఎల్లప్పుడూ తపిస్తుంటారని ప్ర జాపాలన పత్రికా యజమాని రత్నరాజు అన్నారు.

# ఎగసిపడుతున్న ఇంధన ధరల మంటలు

న్యూఢిల్లీ,జూన్ 18(ప్రజాపాలన ప్రతినిధి):దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెంపు కొనసాగుతుంది. శుక్రవారం పెట్రోల్, డీజిల్ ధరలను చమురు కంపెనీలు పెంచేశాయి. ఇప్పటికే ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠస్థాయికి చేరగా, తాజాగా లీటర్ పెట్రోల్‌పై 28 పైసలు, డీజిల్‌పై 32 పైసలు వరకు పెరిగింది. కొత్తగా పెంచిన ధరలతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ రూ. 96.93, డీజిల్ రూ. 87.69కు పెరిగింది. మరో వైపు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో పెట్రోల్ రూ. 105 మార్క్‌ను దాటింది. దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో పెట్రోల్ ధర రూ. 103కి చేరింది. మరో వైపు రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో పెట్రోల్ రూ. 108.07 డీజిల్ రూ. 100.82కు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా,దేశంలో చమురు కంపెనీలు ధరలను పెంచాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత మే 4వ తేదీ నుంచి ఇప్పటి వరకు 27 సార్లు ధరలు పెరగ్గా.. పెట్రోల్‌పై రూ. 6.61, డీజిల్ రూ. 6.91 పెరిగింది. ఫిబ్రవరి 26న ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా,చివరిసారిగా ఫిబ్రవరి 27న ధరలు పెంచారు. ఆ తర్వాత ధరలు పెరుగలేదు. గురువారం అమెరికా మార్కెట్లో ట్రేడింగ్ ముగిసే సమయానికి బ్రెంట్ ముడి బ్యారెల్‌కు 1.31 డాలర్లు తగ్గి 73.08 డాలర్లకు పడిపోయింది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 1.11 డాలర్లు తగ్గి.. బ్యారెల్ 71.04 వద్ద ట్రేడవుతోంది.దేశంలోని వివిధ నగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలుఇలావున్నాయి. న్యూఢిల్లీలో పెట్రోల్ రూ. 96.93, డీజిల్ రూ. 87.69 ముంబైలో పెట్రోల్ రూ. 103.08, డీజిల్ రూ. 95.14 హైదరాబాద్‌లో పెట్రోల్ రూ. 100.74, డీజిల్ రూ. 95.59 విజయవాడలో పెట్రోల్ రూ. 102.69, డీజిల్ రూ. 96.97 %తీ%చెన్నైలో పెట్రోల్ రూ. 98.14, డీజిల్ రూ. 92.31 కోల్‌కతాలో పెట్రోల్ రూ. 96.84, డీజిల్ రూ. 90.54 భోపాల్‌లో పెట్రోల్ రూ. 105.13, డీజిల్ రూ. 96.35 రాంచీలో పెట్రోల్ రూ. 92.91, డీజిల్ రూ. 92.57 బెంగళూరులో పెట్రోల్ రూ. 100.17, డీజిల్ రూ. 92.97 పాట్నాలో పెట్రోల్ రూ. 99, డీజిల్ రూ. 93.01 చండీగఢ్‌లో పెట్రోల్ రూ. 93.22, డీజిల్ రూ. 87.34 లక్నోలో పెట్రోల్ రూ. 94.14, డీజిల్ రూ. 88.10 లకు పెంచారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, సామినేని ఉదయభాను పాలాభిషేకం



పెనుగంచిప్రోలుజూన్18(ప్రజాపాలన)మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో ఆటో డ్రైవర్ లకు వైఎస్ఆ ర్ వాహన మిత్ర పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 వేలు అందజేసిన సందర్భంగా శుక్రవారం గ్రామ సచి వాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వైఎస్ఆర్ సీపీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్ , ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం ఇచ్చిన మాట ప్రకారం సొంత ఆటో ఉన్న ప్రతి ఒక్క డ్రైవర్ కి 3 వ సంవత్సరం వాహన మిత్ర డబ్బులు తమ ఎకౌంట్ లో నేరుగా పదివేల రూ పాయలు జమ చేయడం జరిగిందని ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2.48 లక్షల మంది ఆటో,ట్యాక్సీ సో దరులు లబ్ది పొందారని, ఇంత కష్ట సమయంలో సై తం రూ. 248 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎటు వం టి వివక్ష లేకుండా ఎటువంటి రాజకీయ ప్రమేయం చూపకుండా పారదర్శకంగా అర్హత మాత్రమే కొలమా నంగా ఒకే ఒక్క బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులకు డబ్బులు జమ చేయడం అనేది దేశ చరిత్రలోనే ఆ దర్శంగా తీసుకునే అంశం అని,గతేడాది కంటే ఈ యేడాది సుమారు 25,517 మంది లబ్ధిదారులు పెరి గారని, కరోనా సమయంలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలో నే ఆంధ్రప్రదేశ్ ముందు ఉం దని, ఈ కష్ట సమయంలో కనీసం సొంత నియోజక వర్గ ప్రజలకు భరోసా కల్పించాలని ఆలోచన లేనట్టు వంటి చంద్రబాబు నాయుడు మాత్రం జూమ్ యాప్ లో రాజకీయాలు చేస్తుంటే ఆయనను అనుసరించే టీడీపీ నేతలు ఇంట్లో కూర్చుని రాజకీయ విమర్శలు చేస్తున్నారని విజ్ఞులైన ప్రజలకు అంత తెలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



బెల్లంకొండ,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బేడా బుడగ జంగాల కాలనీలో గల గ్రీస్ మహిళా మండలి ఆధ్వర్యంలో 100 నిరుపేద కుటుంబాలకు బియ్యం,కూరగాయలు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్ర్యమానికి గ్రీస్ మహిళా మండలి అధ్యక్షురాలు దుగ్గి కీర్తన అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై. కుర్రి రాజశేఖర్ హాజరై నిరుపేద కుటుంబాలకు బియ్యం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై. మాట్లాడుతు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి విపత్కర సమయంలో నిరుపేదలకు సహాయం అందించడం గొప్ప విషయం అని వారు అభినందించారు ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని, మాస్క్ ధరించాలి,సానిటైజర్ తో ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి సూచించారు. దళిత నాయకులు దుగ్గి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ కరోనా సమయంలో వ్యక్తి గత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని కోరారు దీని ద్వారా కరోనా తో పాటు సీజనల్ గా వచ్చే డెంగీ,మలేరియా,విష జ్వరాల నుండి కాపాడుకోవచ్చని వారు పేర్కొన్నారు. బెల్లంకొండ మాజీ మండల ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రీస్ మహిళా మండలి సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో స్థానిక పెంటుకొస్తు పాస్టర్ దుగ్గీ శామ్యూల్. మాజీ కో ఆప్షన్ సభ్యులు జాన్ పిరా(సిరిపురం మేస్త్రి) కానిస్టేబుల్ కోటి. ముక్కంటి. మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఏకతాటిపైకి వస్తే పీఠాధిపతిని ప్రకటిస్తాం: మంత్రి వెల్లంపల్లి

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబీకులందరూ ఒకతాటిపైకి వస్తారన్న విశ్వాసముందన్నారు. పీఠాధిపతి వ్యవహారంలో లబ్ధి పొందాలని దయచేసి ఎవరూ చూడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తాము పీఠాధిపతులను ఎవరినీ మఠానికి పంపలేదని, మఠాధిపతులది సూచన మాత్రమే అని ఆయన తెలిపారు. పీఠాధిపతి నియామకానికి సంబంధించి ఎలాంటి గడువు లేదని, అందరూ ఏకతాటిపైకి వస్తే రేపే పీఠాధిపతిని ప్రకటిస్తామని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు.

## పర్చూరు ఎఎంసి చైర్మన్ జువ్వాను అభినందించిన భవనం



పర్చూరు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసిన వారిని గుర్తించి వారికి సముచిత రీతిన పదవులు ఇవ్వడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమైందని మాజీ జెడ్పిటిసి సభ్యులు భవనం శ్రీనివాసులు రెడ్డి చెప్పారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జువ్వా శివరామ్ ప్రసాద్ ను నియమించిన సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నిర్ణయాన్ని హర్షించారు. శుక్రవారం ఉదయం శివరామ్ ప్రసాద్ ను కలసి అభినందించారు. చైర్మన్ ను కలసిన వారిలో మాజీ ఎంపిపి కొల్లా వెంకట్రావు, దగ్గుబాడు సర్పంచ్ గేరా ఠాగూర్, ఇంకొల్లు మండలం వైయస్సార్ సిపి నాయకులు తానికొండ ఎలియాజర్, సూదివారిపాలెం గ్రామ సర్పంచ్ గోరంట్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఇంధన ధరలకు వ్యతిరేకంగా సిఐటియు నిరసన ప్రదర్శన

గుడ్లూరు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు ను నిరసిస్తూ, వామ పక్ష పార్టీల పిలుపు మేరకు గుడ్లూరు సీపీఎం, సీఐటీయూ, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోహైస్కూల్ నుండి, బస్టాండ్ సెంటర్ వరకు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో, ఆటో వర్కర్స్, ఆటో కు, తాడు కట్టి, లాగడం చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు,జి .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, మే నెల ఉప ఎన్నికల ఫలితాలు తరువాత,24 సార్లు డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి , వాహన దారులకు, ప్రజలకు, మోయలేని భారం మోపింద ని,విమర్శించారు . బీజేపీ కి కార్పొరేట్ల ప్రయోజనాలు తప్ప, ప్రజల బాగోగులు, గాలికి వదిలేసింద నీ, ఏద్దేవ చేశారు. పెట్రోల్ డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ , టాక్స్ 69 శాతం పెంచి నందు వలనే, ధరలు పెరిగాయని జివి అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధర లు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జి. వెంకటేశ్వర్లు , గుడ్లూరు, నరసాపురం సీపీఎం శాఖా కార్యదర్శులు,ఎమ్.జాలయ్య, పి.పాలయ్య, సీఐటీయూ కార్యదర్శి, కొట్టే వెంకయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు,రామచంద్రయ్య, రాపూరి మాల్యాద్రి, బొక్కా వెంకటరావు బాలయ్య, వల్లె పు. కొండయ్య, ఆటో వర్కర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలకుశంకుస్థాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలుజూన్18ప్రజాపాలన: మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రెండు వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సా మినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ సం ద ర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు మేలుకలిగే వివిధ పథకాలకు ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ముం దుంటారన్నారు. పాలన అందరికి అందుబాటులో ఉం డాలని ముఖ్యమంత్రి జగన్ కోరుకుంటున్నారన్నారు.

## జిల్లా యస్పి రవీంద్ర బాబు ఆకస్మిక తనిఖీ



వత్సవాయిజూన్18ప్రజాపాలన: శుక్రవారం వత్స వాయి పోలీస్ స్టేషన్ ను జిల్లా యస్పి రవీంద్ర బాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగాముం దుగా పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డుల ను జనరల్ డైరీ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ప రిధిలో శాంతిభద్రతల గూర్చి ఎస్సై మహాలక్ష్ముడు నీ అడిగి తెలుసుకున్నారు కరోనా నియంత్రణ కై కర్ఫ్యూ అమలను పటిష్టంగా అమలు చేయాలని ఇసుక అక్ర మ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చే యాలని పో లీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క వివరాలను వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకు న్నారు. తెలంగాణా మద్యం జిల్లాకు తరలి రాకుండా జిల్లా సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయండన్నారు తెలంగాణ మద్యం జిల్లాకు తరలి రాకుండా అంతర్రాష్ట్ర జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు వద్ద గట్టి భద్రతను ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణం గా తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ అన్నారు ఈ కా ర్యక్రమంలో జగ్గయ్య పేట సీఐ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను వెంటనే రద్దు చేయాలి డిసిసి ప్రెసిడెంట్ జండర్ సుధాకర్



నరసరావుపేట, జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను వెంటనే రద్దు చేయాలని గుంటూరు జిల్లా డిసిసి ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు.పిసిసి అధ్యక్షులు డా. సాకే శైలజానాథ్ ఇచ్చిన పిలుపు మేరకు నరసరావుపేట డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో ప్రభుత్వం విదించు చున్న చెత్త సేకరణ పన్నులకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ నరసరావుపేట పట్టణ మున్సిపల్ కమిషనర్ కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ ,దేశంలోనూ, రాష్ట్రంలోనూ కరోనా మహమ్మారి విజృంభన, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, నిత్యావసరాల ధరల పెరుగుదల, పనులులేక సామాన్య జీవితం విలవిస్తోన్న ఈ తరుణంలో రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన 196, 197, 198 జి.ఓ.ల ద్వారా నగర పంచాయితీలు, మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పోరేషన్లలో ఇంటి నుండి చెత్త సేకరణ మీద కూడా పన్నులు విధించాలనే ఆలోచనదుర్మార్గమైన చర్య అని,దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రముగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నదని అన్నారు.ఇటీవల రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, కార్పోరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఆయా ప్రాంతాలలోస్థానిక ప్రజా ప్రతినిధులు వున్నారు. అక్కడ వున్నటువంటి పరిస్థితుల ఆధారంగా పన్నులు విధించాలా, వద్దా అనేది ఆ ప్రజా ప్రతినిధులు ఆలోచన చేయడం అనేది ఆనవాయితీగా వస్తున్నది. కానీ కేంద్రప్రభుత్వం దగ్గర నుండి నిధులు తెచ్చుకోలేని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతూ ఆదాయంపొందాలని ఆలోచనతో ఉండటం సహేతుకం కాదు. ఈ పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వంచేయాలనుకుంటోన్న నిలువుదోపిడీని ఆపుచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఆస్తిఆధారితంగా పన్నులు వేయాలనుకోవడం దారుణం, అప్రజాస్వామ్యం, ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలే తప్ప ఇలా నియంతృత్వం ధోరణితో వ్యవహరించడాన్నికాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్ని. చెత్తపై వేసిన టాక్స్ వల్ల చిన్న ఇండ్లలో ఉంటున్నవారు, తోపుడు బండ్లు,పరిశ్రమలు, వ్యాపార సంస్థలపై పెద్ద ఎత్తున భారం పడనున్నది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జి.ఓ.లను రద్దు చేసి చెత్తపై టాక్స్, విలువ ఆధారిత ట్యాక్స్,నీటిపై ట్యాక్స్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్చేస్తోంది. లేని యెడల ప్రజల మద్దతుతో ఆందోళనా కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరిస్తున్నామని,దీనికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించక తప్పదు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఆర్.శ్రీనివాస్ జిల్లా నాయకులు, సీదా కృష్ణా,పులిరాజు, యుత్ కాంగ్రెస్ నాయకులు, దేవానంద్, నటరాజ్, మైనారిటీ నాయకులు కాజ,ఎన్.సి నాయకులు రమేశ్,రవి,విద్యార్ధి నాయకులు బాబీ తదితరులు పాల్గొని నారు.

# సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందచేసిన తెదేపా నాయకులు,నెట్టెం రఘురాం శ్రీరాం రాజగోపాల్



విజయవాడజూన్18ప్రజాపాలన:తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంటరీ అధ్యక్ష లు నెట్టెం రఘురాం ఆధ్వర్యంలో తూర్పు నియోజ కవర్గ శాసన సభ్యులు గద్దె రాంమోహన్ రావు,మాజీ మంత్రి దేవినేని ఉమామ హేశ్వరరావు, మాజీ శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,మాజీ ఎమ్మె ల్సీ అశోక్ బాబు, శ్రీనివాస రెడ్డి,ఉషారాణి,గాంధీ ,కొ ఠారి సత్యనారాయణప్రసాద్ అందరూ కలసి విజ యవాడ సబ్ కలెక్టర్ కి వినతిప త్రంఅందచేశారు.తె లుగుదేశం పార్టీ చేసినడిమాండ్లు.కోవిడ్ కారణంగా పేద, దిగువ ,మధ్యతరగతి ప్రజ లకు ఉపాధి కరువైం ది కాబట్టి ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహా యం అందించాలి. కరోనా వల్ల జీవనోపాధి కోల్పో యిన ప్రైవేటు ఉపా ధ్యాయులు ,భవన కార్మికులు, చిరు వ్యాపారులు, వృ త్తిదారులు కు పదివేల రూపా యల ఆర్థిక సహా యం అందించాలి. 2. చంద్రన్న బీమా కొనసాగి ఉంటే కోవిడ్ లో మరణించిన ప్రతి కుటుంబానికి 10 లక్షలు వచ్చి ఉండేవి. కనుక ప్రతి కోవిడ్ మృతుని కుటుంబానికి 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి3ఆ క్సి జన్ మరణాల అన్నిటికీ ప్రభుత్వానిదే బాధ్యత కాబ ట్టి వారి కుటుంబాలకు 25 లక్షల పరిహారం చెల్లిం చా లి4. కరోనా దెబ్బకు వ్యవసాయ రంగం కుదేలైంది.ఈ క్రమంలో రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ ఉ త్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బకాయి లను కూడా వెంటనే చెల్లించాలి5. కరోనా మృతుల ద హన సంస్కారాలకు ప్రభుత్వం ప్రకటించిన 15 వేల రూపాయల సహాయం అందించాలి6కేంద్ర జర్నలిస్టు లను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి 50 లక్షల బీ మా సౌకర్యం కల్పించింది, అదేవిధంగా ఏపీ జర్నలిస్టు లను కరోనా వారియర్స్ గా గుర్తించి వారికి బీమా సౌ కర్యం కల్పించాలి.7 విధి నిర్వహణలో చనిపోయిన వైద్య, పారిశుద్ధ్య, పోలీస్, కరోన ఫ్రంట్ లైన్ వారియర్స్ కుటుంబాలకు ఆలస్యం చేయకుండా 50 లక్షలు అందించాలి8అన్న క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించి కోవిడ్ బాధితుల తో పాటు పేదల ఆకలి తీర్చాలి9. క రోనా మందులు, ఆక్సిజన్ సరఫరా, ఆసుపత్రుల్లో బె డ్ల కేటాయింపులలో బ్లాక్ మార్కెట్ నిర్వహిస్తున్న వై సిపి వారిపై చర్యలు తీసుకోవాలి10.ఆనందయ్య మందు తయారీకి అవసరమైన వస్తువులను ప్రభు త్వం అందించి ఆ మెడిసిన్ రాష్ట్రమంతా సరఫరా అ య్యేలా చర్యలు తీసుకోవాలి

# రెండేళ్ల పాలనలో అమలుకాని మైనారిటీల సంక్షేమం:జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్.అబ్దుల్ అజీమ్

ఒంగోలు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):టీడీపీ తెచ్చిన విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసి ముస్లీం విద్యార్థులు విదేశాల్లో చదువుకోకుండా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ అజీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ముస్లీం మైనార్టీ కార్పొరేషన్ నిధులు మళ్లించి దానిని నిర్వీర్యం చేశారన్నారు. దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఏ ఒక్క ఆడపిల్లకు ఇవ్వలేదని షేక్.అబ్దుల్ అజీమ్ మండిపడ్డారు.ఇమామ్,మౌజన్లకు వేతనాలు ఇవ్వకుండా బకాయి పెట్టి వాళ్లఉసురు పోసుకుంటున్నారన్నారు. ప్రతి సంవత్సరం పేద ముస్లీంలకు చంద్రన్న ఇచ్చే రంజాన్ తోఫాను రద్దు చేసి వాళ్ల పొట్టకొట్టారని విమర్శించారు. ముస్లీం వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జా అవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారని విమర్శించారు.రూ.1000 కోట్లతో ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు దాని ఊసే లేదన్నారు .ఉర్దూ భాష అభివృద్ధిని పడకేసి అసలు దాని మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నూతన షాదీ ఖానాల నిర్మాణాలు ఎలాగు లేవు, కనీసం ఉన్న వాటి నిర్వహణ గాలికి వదిలేసి నిండా ముంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలపై 35 దాడులు జరిగినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని అన్నారు. ముస్లింల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తే రాబోయే రోజుల్లో తగుమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.




స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 19, జూన్ 2021


## ఆరోగ్య సార్వభౌమత్వానికి అవరోధాలు

ఫార్మారంగం సమగ్ర పురోగతికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అభివృద్ధిపరచాలి. అరకొర నిధుల కేటాయింపుతో సదరు మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎప్పటికి జరిగేను? ఈ లోగా చైనీస్ కంపెనీలు మన ఫార్మా విపణిని స్వాయత్తం చేసుకుంటే ఆశ్చర్యమేముంది? ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఖర్చు పెట్టదలుచుకున్న రూ.6940 కోట్లను రాబోయే మూడు సంవత్సరాలలోపే ఖర్చు పెట్టితీరాలి. ఐదుదశాబ్దాల క్రితం భారతీయ ఔషధ విపణి ('ఫార్మ్యులేషన్స్'గా సుప్రసిద్ధం)లో బహుళజాతి కంపెనీలే మూడింట రెండు వంతుల వాటా కలిగివుండేవి. 1970లో 'ప్రొడక్ట్ పేటెంట్స్'ని మన ప్రభుత్వం రద్దు చేసింది. బహుళజాతి కంపెనీలకు పేటెంట్లు ఉన్న ఔషధాలను ప్రత్యామ్నాయ ప్రక్రియల ద్వారా భారతీయ కంపెనీలు ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం అనుమతి నిచ్చింది. దరిమిలా భారతీయ ఔషధ తయారీ రంగం శీఘ్రగతిన పురోగమించింది. భారతీయ విపణిలోనే కాదు, దేశ దేశాల ఔషధ విపణిలో భారతీయ కంపెనీలే అగ్రగాములుగా ఆవిర్భవించాయి. ప్రపంచ ఔషధ రంగంలో మన కంపెనీల ఆధికత్యత నేటికీ చెక్కు చెదర లేదు. ఔషధాల ఉత్పత్తికి అవసరమైన ప్రాథమిక పదార్థాల (వీటినే సాంకేతికంగా 'యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్ గ్రీడియంట్స్' లేదా ఏపీఐలు అంటారు) వ్యాపారం భిన్న రీతిలో సాగింది. 1991లో కేవలం 1 శాతం ఏపీఐలను మాత్రమే మన కంపెనీలు దిగుమతి చేసుకునేవి. ఆర్థిక సంస్కరణల ఫలితంగా ఈ పరిస్థితి మారిపోయింది. 1990 దశకం మధ్యనాళ్లకే మన ఫార్మా కంపెనీలు తమకు అవసరమైన ఏపీఐలలో 70 శాతాన్ని దిగుమతి చేసుకోసాగాయి. వీటిలో అత్యధిక భాగం చైనా నుంచే కావడం గమనార్హం. ప్రస్తుత కొవిడ్ విపత్కర పరిస్థితులలో మన దేశంలో ఆ మహమ్మారి బాధితుల చికిత్సకు అవసరమైన ఔషధాలు అందుబాటులో లేకపోవడం ఏపీఐలను దిగుమతి చేసుకోవడానికి అనేక ఆటంకాలు నెలకొనడమే కారణం. పార్మ్యులేషన్స్ మార్కెట్‌లో భారతీయ కంపెనీల ప్రాబల్యానికి సైతం తీవ్ర సవాళ్ళు ఏర్పడుతున్నాయి.. రాబోయే ఐదారు సంవత్సరాలలో మన ఫార్మ్యులేషన్స్ విపణిలోకి చైనా ప్రవేశించవచ్చుని 'పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' ప్రతినిధి శక్తివేల్ సెల్వరాజ్ తెలిపారు. గతంలో ఏపీఐల విషయంలో భారతీయ కంపెనీల ఆధిక్యాన్ని తగ్గించివేసిన విధంగా ఫార్మ్యులేషన్స్ విపణిలో కూడా భారతీయ కంపెనీలపై చైనా సంస్థలు పై చేయి సాధించే అవకాశం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఫార్మా కంగంలో చైనా నుంచి ఎదురు కానున్న సవాల్‌ను భారత ప్రభుత్వం గుర్తించింది. ఔషధాల ఉత్పత్తికి సంబంధించిన మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపరిచేందుకు వచ్చే ఆరేళ్ళలో రూ.6940 కోట్లను ఖర్చు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. అంతేగాక 19 వైద్య సాధనాలను భారతీయ తయారీ దారుల నుంచే కొనుగోలు చేయాలని కూడా ప్రభుత్వం నిర్దేశించింది. అయితే చైనా నుంచి ఎదురవనున్న సవాళ్లను ఎదుర్కోవడానికి మరిన్ని చర్యలు మరింత వేగంగా చేపట్టితీరాలి. లేనిపక్షంలో చైనీస్ ఫార్మ్యులేషన్స్ మన ఔషధ విపణిలో త్వరలోనే పూర్తి ప్రాబల్యం వహించే ప్రమాదం ఎంతైనా ఉంది. తొట్టతొలుత చేపట్ట వలసిన చర్య దిగుమతి సుంకాల పెంపుదల. దిగుమతులు వ్యయభరితమయితే దేశీయ ఉత్పత్తులకు ఇతోధిక ప్రోత్సాహం లభిస్తుంది. తక్కువ ధరలకు ఔషధ ఉత్పత్తులు సామాన్యులకూ అందుబాటులో ఉంటాయి. అయితే 2021-22 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో వైద్య పరికరాల దిగుమతిపై సుంకాలను పెంచకపోవడం పట్ల 'అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్' ప్రతినిధి రాజీవ్ నాథ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్రంట్ లైన్ మెడికల్ టెక్నాలజీస్ అభివృద్ధికి భారీ మదుపులు చేయడమనేది చేపట్ట వలసిన రెండో చర్య. ఫార్మా రంగంలో భారతీయ కంపెనీల ప్రస్తుత ఆధిక్యత జెనరిక్ మందుల ఉత్పత్తిపై ఆధారపడివున్నది. ఇవి, పేటెంట్ చట్టాల పరిధిలో ఉండకపోవడమే అందుకు ప్రధాన కారణం. మౌలిక ఆవిష్కరణలు ప్రధానంగా బహుళజాతి సంస్థలవే. తత్కారణంగా వాటికి తమ నవ కల్పనలపై ఇరవై సంవత్సరాల పాటు పేటెంట్ రక్షణ ఉంటుంది. తద్వారా ఆ కంపెనీలకు భారీ లాభాలు సమకూరుతున్నాయి. కరోనా టీకా కొవిషీల్డ్‌ను తయారుచేసిన ఆస్ట్రా జెనెకా భారత్‌లో ఆ వ్యాక్సిన్‌ను ఉత్పత్తిచేసేందుకు సీరమ్ ఇనిస్టిట్యూట్‌కు లైసెన్స్ ఇవ్వడం ద్వారా అపరిమిత ఆర్థిక లబ్ధిని పొందుతోంది. కొవిడ్ టీకాలను అభివృద్ధిపరిచేందుకు ఫైజర్, ఆస్ట్రా జెనెకా రెండూ భారీ ఆర్థిక సహాయాన్ని పొందాయి. మరి భారతీయ కంపెనీ భారత్ బయోటెక్‌కు ఈ విషయంలో అందిన ఆర్థిక సహాయం కేవలం రూ.65 కోట్లు మాత్రమే! కొవిడ్ నియంత్రణకు అత్యవసర ఔషధాలను అభివృద్ధిపరిచేందుకై 2021-22 కేంద్ర బడ్జెట్ భారతీయ కంపెనీలకు ఎలాంటి ఆర్థిక తోడ్పాటు సమకూర్చలేదని 'పాలీ మెడికేర్' సంస్థ ప్రతినిధి హిమాంశు వైద్ పేర్కొన్నారు. ఆరోగ్య భద్రతకు అవశ్యకమైన సకల ఔషధాలు, సాధనాల తయారీని వేగవంతం చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల ను ఇతోధికంగా అభివృద్ధిపరిచేందుకుగాను భారీ పెట్టుబడులు పెట్టడం మూడో చర్యగా ఉండి తీరాలి. రాబోయే ఆరు సంవత్సరాలలో ఇందుకు రూ.6940 కోట్లు ఖర్చు పెట్ట నున్నట్టు కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎంత ఖర్చు పెడతారనేది స్పష్టంగా తెలియదు. భావి వ్యయాల విషయం గురించి ఇంక చెప్పేదేముంది? ఫార్మారంగం సమగ్ర పురోగతికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అభివృద్ధిపరిస్తే ప్రైవేట్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను నెలకొల్పుకుంటాయి. అయితే అరకొర నిధులతో సదరు మౌలికసదుపాయాల అభివృద్ధి ఎప్పటికి జరిగేను? ఈ లోగా చైనీస్ కంపెనీలు మన ఫార్మా విపణిని స్వాయత్తం చేసుకుంటే ఆశ్చర్యమేముంది? ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఖర్చు పెట్ట దలుచుకుంది రాబోయే మూడు సంవత్సరాలలోపే ఖర్చు పెట్టితీరాలని హిమాంశు వైద్ డిమాండ్ చేశారు. ఫార్మా రంగ అభివృద్ధికి చేపట్ట వలసిన నాల్గవ చర్య మూల ధన పెట్టుబడులను అందు బాటు టలో ఉంచడం. మూల ధన పెట్టుబడులకు అవసరమైన రుణాలు తీసుకోవడానికి అయ్యే వ్యయం చైనాలో 5 శాతం కాగా భారత్‌లో 12 శాతంగా ఉంది! మరో ముఖ్యమైన విషయమేమిటంటే ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు తమ ఆరోగ్య సార్వభౌమత్వాన్ని మరింత పటిష్ఠంగా నిర్మించుకునేందుకు ఫార్మా కంపెనీలకు ఇతోధిక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయి. అమెరికాలో ఏపీఐల తయారీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈస్ట్‌మన్ కోడక్ కంపెనీకి అమెరికా ప్రభుత్వం రూ.5700 కోట్లు ఆర్థిక సహాయమందిస్తోంది. కోడక్ కంపెనీ ఆ మొత్తాన్ని 25 సంవత్సరాలలో తిరిగి ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంది. ఇది చాలా ఉదార సహాయం. మరి మన ప్రభుత్వం ఏ ఫార్మా కంపెనీకైనా ఇటువంటి ఆర్థికసహాయం అందిస్తుందా? తెలుసుకోవల్సిన మరో ముఖ్యమైన విషయమేమిటంటే అమెరికా ప్రభుత్వం ఆ ఆర్థిక సహాయాన్ని రక్షణ ఉత్పత్తుల చట్టం కింద సమకూరుస్తుంది. దేశ రక్షణకు ఏపీఐలను దేశీయంగా ఉత్పత్తి చేసుకోవడం తప్పనిసరి అని అమెరికా ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## జోకర్ సాఫ్ట్‌వేర్ తో జాగ్రత్త..

కరోనా మహమ్మారి సమయంలో అందరినీ భయపెడుతోంది జోకర్ సాఫ్ట్‌వేర్. దీనిబారినపడి యువత తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే గూగుల్ ఐదుసార్లు జోకర్ సాఫ్ట్‌వేర్‌ను డిలీట్ చేసింది. అయినా మళ్లీ ప్రత్యక్షమవుతూనే ఉంది. యువతను దెబ్బకొడుతూనే ఉంది. ముఖ్యంగా మెట్రో నగరాలను జోకర్ సాఫ్ట్‌వేర్ కుదిపేస్తూనే ఉంది. వివిధ పద్ధతుల్లో మొబైల్ ఫోన్స్, డెస్క్ టాప్‌లపై ప్రత్యక్షమవుతూనే ఉంది. ఆ సాఫ్ట్‌వేర్ ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతిలోకి సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత సమాచారం వెళ్లిపోతోంది. బ్యాంకు వివరాల నుంచి వ్యక్తిగత ఫొటోల వరకు అన్నీ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని, సాఫ్ట్‌వేర్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ఇప్పటికే ఏడు లక్షల మంది ఆండ్రాయిడ్ యూజర్స్ జోకర్ మాల్‌వేర్‌తో లింకులు ఉన్న యాప్స్(సురక్షితం కానీ)ను డౌన్‌లోడ్ చేసుకున్నారని, వాళ్లలో చాలామంది ఆర్థిక లావాదేవీలు ప్రమాదం అంచున ఉన్నాయని మహారాష్ట్ర పోలీసులు ఒక ప్రకటన జారీ చేశారు. మొదటిసారి 2017లో గూగుల్‌లో దర్శనమిచ్చింది. ఇది చాలా ప్రమాదకరమైన మాల్‌వేర్ అని, దీనికి అడ్డుకట్ట వేసేందుకు మూడేళ్లపాటు శ్రమించామని పోయినేడాది గూగుల్ ప్రకటించుకుంది. కానీ, కిందటి ఏడాది జులైలో గూగుల్ ప్లే స్టోర్‌లో మళ్లీ జోకర్ కదలికలు కనిపించాయి. దీంతో అప్రమత్తమైన గూగుల్, కొన్ని అనుమానాస్పద యాప్‌ల్ని ప్లే స్టోర్ నుంచి తొలగించింది. అయినప్పటికీ జోకర్ భయం పూర్తిగా తొలగిపోలేదు. ఇక ఇప్పుడు జోకర్ మాల్‌వేర్ గురించి ఫిర్యాదులు తమ దృష్టికి రావడంతో మహారాష్ట్ర పోలీసులు దేశవ్యాప్తంగా ఒక అలర్ట్ జారీ చేయడం విశేషం. ఏం చేయాలంటే యాప్‌లకు(అవసరం లేనివాటికి) ఎస్సెమ్మెస్ యాక్సెస్ పర్మిషన్‌ను తొలగించాలి. అవసరం లేని సర్వీసులు, సబ్‌స్క్రిప్షన్‌ల నుంచి బయటకు వచ్చేయాలి. ముఖ్యమైన పాస్‌వర్డ్‌లను, నెట్‌బ్యాంకింగ్ సమాచారాన్ని ఫోన్‌లో దాచిపెట్టుకోకపోవడం మంచిది. క్రెడిట్ కార్డు బిల్లులను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడం, తెలియకుండా జరిగిన కొనుగోళ్లపై దృష్టి సారించడం, అనవసరమైన యాప్స్‌ను డౌన్ లోడ్ చేసుకోకపోవడం, రివ్యూల్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే యాప్స్ అయినా సరే అనుమానంగా అనిపిస్తే తొలగించడం. యాంటీ వైరస్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవడం చేయాలి. 2020లో 11 'జోకర్' అనుమానిత యాప్స్‌ను ప్లే స్టోర్‌లో గుర్తించారు. ఈ ఏడాది ఆ సంఖ్య 22కి పైనే ఉంది. యూజర్‌కు తెలియకుండానే రెప్పపాటులో డబ్బులు మాయం చేయడంలో ఈ సాఫ్ట్వేర్ దిట్ట. ఆండ్రాయిడ్ యూజర్‌పై యాడ్స్ రూపంలో ఈ మాల్‌వేర్ దాడి చేస్తుంది. మెసేజ్‌లు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు, పేమెంట్‌లకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోగలుగుతుంది. ఒకవేళ ట్రాన్సాక్షన్ అయినట్లు యూజర్‌కు మెసేజ్ వచ్చినా, అప్పటికే ఆలస్యం జరిగిపోయి ఖాతా మొత్తం ఖాళీ అయిపోతుంది. కాబట్టి, యాడ్‌లను క్లిక్ చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. కరోనా సంక్షోభ సమయంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆండ్రాయిడ్ డివైజ్‌లను లక్ష్యంగా చేసుకొని జోకర్ మాల్వేర్ దాడి చేస్తోంది. ముఖ్యంగా మెట్రో నగరాల్లో ఇప్పటికే ఈ మాల్వేర్ ద్వారా ఎంతో మంది యువత మోసపోయారు. ఈ మాల్వేర్‌తో యూజర్‌కు సంబంధించి బ్యాంకింగ్ వివరాలతో పాటు వ్యక్తిగత సమాచారం కూడా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది. జోకర్ మాల్వేర్‌కు అడ్డుకట్టవేయడానికి అవసరం లేని యాప్‌లకు ఎస్ఎమ్మెస్ యాక్సెస్‌ను తొలగించాలి. ముఖ్యమైన పాస్‌వర్డ్‌లను, నెట్‌బ్యాంకింగ్ సమాచారాన్ని ఫోన్‌లో స్టోర్ చేసుకోకూడదు. అనవసరమైన యాప్‌లను అన్ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ప్లేస్టోర్‌లో ఉన్నా సరే అనుమానం ఉంటే యాప్ జోలికి పోకపోవడమే మంచిది. క్రెడిట్ కార్డుకు సంబంధించిన వివరాలు, ఫొటోలు, ఫోన్‌లో లేకుండా చేసుకోవాలి. నాణ్యమైన యాంటీ వైరస్‌ను ఉపయోగించాలి. ప్రస్తుతం విద్యార్థులు మొబైళ్లతో ఆన్‌లైన్ క్లాసులు చదువుతున్న పరిస్థితులు. ఇలాంటి సమయంలో ఆ మాల్‌వేర్ యాప్స్‌లో చొరబడి సర్వనాశనం చేస్తోంది. గూగుల్ ప్లేస్టోర్‌లో కొత్త వైరస్ యాప్స్‌లో చేరింది. గూగుల్ డిలీట్ చేసిన 11 యాప్స్‌లో ఇమేజ్ కంప్రెస్, రిలాక్సేషన్, ఆండ్రాయిడ్ ఎస్ఎంఎస్, చెర్రీ, సెండ్ ఎస్ఎంఎస్, లవింగ్, లవ్ మెసేజ్, విత్ మీ, హెచ్.ఎం వాయిస్, ఫ్రెండ్స్ ఎస్ఎంఎస్, రికవరీ ఫైల్స్, ఎల్ ప్లాకర్, రిమైండ్ మీ, మెమరీ గేమ్ ట్రైనింగ్ ఉన్నాయి. ఇవేవీ ప్రజలు పెద్దగా వాడే యాప్స్ కాదు. కానీ వీటిని డౌన్‌లోడ్ చేసుకున్న వాళ్లు చిక్కుల్లో పడ్డారు. ఈ యాప్స్ ఉన్నవాళ్లు డిలీట్ చేయాలని గూగుల్ కోరింది. ఈ జోకర్ మాల్‌వేర్‌ను సృష్టించిన వాళ్లు తమను గుర్తించకుండా ఉండేందుకు చాలా పాత టెక్నిక్స్‌ను వాడుతున్నారు. జనరల్‌గా గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్స్‌కి ఫుల్ సెక్యూరిటీ ఉంటుంది. కానీ ఈ జోకర్ ఆ సెక్యూరిటీని బ్రేక్ చేయగలుగుతోంది. దీన్ని కనిపెట్టడం గూగుల్ వల్ల కూడా కావట్లేదంటే ఇది ఎంత డేంజరో అర్థమవుతోంది. ఇలాంటి మాల్వేర్‌ల దాడి మనపై జరగకుండా ఉండాలంటే బ్రాండెడ్ కాని యాప్స్ జోలికి వెళ్లకపోవడం మేలు. వీలైనంతవరకూ గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల నుంచి వచ్చే యాప్స్‌నే డౌన్‌లోడ్ చేసుకుంటే మాల్వేర్‌ల దాడి నుంచి తప్పించుకోవచ్చు.

**- వాసిలి సురేష్**
**9494615360**

## పేటెంట్లు కాదు, పేషెంట్లు ముఖ్యం...!

కరోనా మొదటి వేవ్?తోనే విలవిల్లాడిన ప్రజలు రెండవ వేవ్‌ను తట్టుకోలేకపోయారు. ఆసుపత్రుల్లో బెడ్స్ లేక, ఆక్సిజన్ దొరక్క, మందులు లభ్యం కాక, అన్నింటికంటే ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేక నగం చచ్చిపోతున్నారు. తెలుగు ప్రజలు త్యాగంతో సాధించుకున్న వైజాగ్ స్టీలు ప్లాంటు ఆక్సిజన్ ఇచ్చి అనేక రాష్ట్రాల్లోని ప్రజల ప్రాణాలను నిలిపింది. సమాజ శ్రేయస్సు కోరేది ప్రభుత్వ సంస్థలే. ప్రభుత్వ మందుల కంపెనీ ఐడిపిఎల్ నేడు ఉండుంటే రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ అతి తక్కువ ధరకు లభ్యమయ్యేది. డబ్ల్యూటీఓ నిబంధనలను తయారుచేసేటపుడు తెలిసో తెలియకో ఒక చిన్న వెసులుబాటును పేద దేశాలు కల్పించుకున్నాయి. దాని ప్రకారం ఒక దేశంలో ఆరోగ్యపరంగా అత్యవసర పరిస్థితులు ఏర్పడినపుడు కంపల్సరీ లైసెన్సింగ్ ఇవ్వటానికి అవకాశం ఉన్నది. 1970 పేటెంటు చట్టం సెక్షన్ 84 ప్రకారం ఒక మందు ఖరీదును ప్రజలు భరించలేకపోతే, లేదా స్థానిక మార్కెట్‌లో ఆ మందు అందుబాటులో లేకపోతే - పేటెంటు అధికారి స్థానిక ఉత్పత్తిదారునికి తప్పనిసరి లైసెన్సు ఇవ్వవచ్చు. తక్కువ ధరకు ప్రాణాలను నిలిపే మందుల తయారీకి అనుమతించి, పేటెంటు చట్టాన్ని పక్కన పెట్టవచ్చు. కానీ శక్తివంతమైన, దుర్మార్గమైన బహుళజాతి కార్పొరేట్ కంపెనీలకు ఎదురొడ్డి నిలిచేదెవరు? కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా కంపల్సరీ లైసెన్సును ఇవ్వవచ్చునని చట్టంలో ఉంది. పరిశోధన ఖర్చులకు పేటెంటు కంపెనీకి అమ్మకాలలో 4-6 శాతం రాయల్టీగా ఇచ్చేటట్లుగా కూడా చట్టంలో ఉంది. మార్చ్ 2012న ఇండియన్ పేటెంట్ ఆఫీసర్ పిహెచ్ కురియన్ ఈ అంశంలో ధైర్యంగా ప్రజలకు అనుకూలంగా తీర్పును ఇచ్చారు. మొదటిసారీ ఆఖరుసారీ ప్రజలకు అనుకూలంగా కంపల్సరీ లైసెన్సింగ్ ఆర్డర్‌ను ఇచ్చి కురియన్ చరిత్రలో నిలిచారు. భారతదేశంలో నెలకు సరిపోయే నెక్సావార్ మందును రూ. 8800కు అమ్మేటట్లుగానూ బేయర్ కంపెనీకి అమ్మకాలలో 6 శాతం ఇచ్చేటట్లుగానూ ఇండియన్ పేటెంట్ యాక్ట్ కింద పేటెంట్ ఆఫీసు చారిత్రాత్మక ఆర్డరును ఇచ్చింది. యాభై ఏళ్ళ పేటెంటు చట్టం చరిత్రలో ప్రజల మేలుకోసం ఇచ్చిన తీర్పు ఇదే. సోరాఫెనిబ్ (బ్రాండ్ నేమ్: నెక్సావార్) అనే లివర్, కిడ్నీ, కేన్సర్ మందును బేయర్ కంపెనీ మన దేశంలో అమ్ముతున్నది. 1970 పేటెంట్ చట్టం ప్రకారం అందుకు ఆ కంపెనీకి హక్కులున్నాయి. ఆ కేన్సర్ మందును వేరెవరూ తయారు చేయకూడదు, అమ్మకూడదు. నెలకు సరిపోయే ఆ మందును ఆ కంపెనీ రూ. 2లక్షల80వేలకు అమ్ముతున్నది. ఇలా ఎన్నో కంపెనీలు పేటెంట్ పేరున ప్రజలను పీక్కు తింటున్నాయి. ఈ కంపెనీలు తమ పరిశోధనలకు అయిన ఖర్చును ఒకటి రెండేళ్ళలోనే వసూలు చేసుకోగలవు. కానీ మందు తయారీ ఖర్చుకు కొన్ని వేల రెట్లు అధికంగా ఇరవయ్యేళ్ళ పాటు రాబడిని గుంజుతున్నాయి. అత్యవసర పరిస్థితులలో కంపల్సరీ లైసెన్సు ఇవ్వవచ్చునని కురియన్ చేసి చూపించారు. కరోనా మహమ్మారిని మించి అత్యవసర పరిస్థితి ఏమున్నది? ప్రభుత్వం, మందుల కంపెనీలు కంపల్సరీ లైసెన్సును తీసుకోవచ్చు కదా? రెమ్‌డెసివిర్ మందును, కొవాక్సిన్, కొవిషీల్డ్ టీకాలను కంపల్సరీ లైసెన్సు కిందకు తీసుకురావచ్చు కదా? సోవియట్ సోషలిస్టు ప్రభుత్వం ప్రపంచంలో మొదటిసారిగా ప్రజలందరికీ వైద్యం అనే ఆలోచనను ఆచరణలోకి తెచ్చి ప్రపంచానికి ఆదర్శమయింది. 'లుముంబా' యూనివర్సిటీని స్థాపించి పేద దేశాల విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దింది. లాటిన్ అమెరికన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌ను క్యూబా 1999లో స్థాపించింది. ప్రపంచ ప్రజలందరి ఆరోగ్యం తన ధ్యేయంగా ఎక్కడ వైద్య కార్యకర్తలు అవసరమైతే అక్కడికి వారిని పంపుతున్నది. క్యూబా లాంటి సోషలిస్ట్ దేశాల్లో పరిశోధనలకు ప్రభుత్వమే నిధులను సమకూరుస్తుంది. క్యూబాలోని హవానాలో ఫినిలే ఇనిస్టిట్యూట్ ఐదు కరోనా టీకాల అభివృద్ధిలో పురోగతిని సాధించింది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలు ఈ టీకాల పట్ల ఆసక్తి చూపుతూ లక్షలాది డోసులకు ఆర్డర్లు ఇస్తున్నాయి. ఇలా చిన్న దేశమైన క్యూబా తన ప్రజల ప్రాణాలను కాపాడుకుంటూ ప్రపంచ ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నది. అమెరికా ఆంక్షల వలన క్యూబా ఆదాయం పూర్తిగా పడిపోయింది. అయినా ప్రజల ప్రాణాలను కాపాడటంలో క్యూబా ముందుంది. "ప్రపంచంలోని అత్యంత ధనవంతుని ఆస్తి కన్నా మానవుని ప్రాణం విలువైనది" అని క్యూబా వైద్య విధానాన్ని రూపొందించిన చేగువేరా అన్నారు. ఇలా ప్రజల కోసం ప్రాణాలిచ్చే నాయకులు, సైంటిస్టులు ప్రపంచానికి కావాలి. వేలాదిమంది పసిపిల్లలను పక్షవాతానికి గురిచేసే పోలియో జబ్బుకి డాక్టర్ జోనాస్ సాల్క్ 1955లో మందు కనుగొన్నారు. ఆయన తన పరిశోధనకు పేటెంటు అడగలేదు. ఒక పత్రికా విలేఖరి ఆయనను 'పోలియో టీకాపై పేటెంటు ఎవరిది?' అని అడిగితే ప్రజలది అని సాల్క్ చెబుతూ, సూర్యుడిని పేటెంటు చేయగలమా అన్నారు. ఇలాంటి స్ఫూర్తి నేడు కావాలి. పేటెంటు పేరున ప్రజల ప్రాణాలు తీస్తున్న కార్పొరేట్ మందుల కంపెనీలు లేని వ్యవస్థ కావాలి. అటువంటి వ్యవస్థ లేనపుడు పేటెంటు చట్టంలో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలి. కంపల్సరీ లైసెన్సుకు అనుమతి ఇవ్వాలి. అందరికీ ఆరోగ్యం (యూనివర్సల్ హెల్త్) సిద్ధాంతాన్ని ఆచరించే దేశాలే నేడు కరోనా కట్టడిలో ముందున్నాయి. వన్య జీవుల నుంచి మానవులకు సంక్రమిస్తున్న జూనోటిక్ వ్యాధులన్నిటి వెనకా ఒకే కారణం ఉంది. లాభం తప్ప మరే విలువా లేని పెట్టుబడిదారీ వ్యవస్థలో భూమాత ముడిపదార్థాల గనిగా మారింది. మనుషులు వినియోగదారులుగా మారారు. ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ పెద్దలు ఆధునాతన వైద్యాన్ని అందుకోగలరు, టీకా రాగానే కొనుక్కోగలరు. రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలకే ప్రమాదమంతా. కరోనాని దీటుగా ఎదుర్కోవాలంటే తక్షణకర్తవ్యంగా కరోనా మందులను, టీకాలను కంపల్సరీ లైసెన్సు కిందకు తేవాలి.



# మూడు నెలల ముచ్చటగా సిమెంటు రోడ్డు నిర్మాణం

నాణ్యత లోపంతో రెండుగా చీలిన సిమెంటు రోడ్డు
20 ఏళ్లు ఉండాల్సిన సిమెంట్ రోడ్డుపై రెండేళ్ళకే భా రీ పగుళ్ళు
రెండు కోట్ల పది లక్షలు పంచాయతీరాజ్ నిధులు



కంచికచర్లజూన్18ప్రజాపాలన: రహదారులు అభివృ ద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తున్నారు.మట్టి రోడ్లను సిసి రహదారులుగా మార్చే పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుంటోంది . పనులను ఎలా చేసినా ఎవరూ పట్టించుకోరనే ధీమా కనిపిస్తోంది. అభివృద్ధికి రాచబాటలుగా ఉ ండాల్సిన రోడ్ల నాణ్యతకు తిలోదకాలివ్వడంతో మూడునాళ్ల ముచ్చటను తలపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ప్రణాళిక లే కుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు వేయడం, సక్రమంగా క్యూరింగ్ చేయక పోవడంతో అ నతి కాలంలోనే పగుళ్లు రావడం, శిథిలం కావడం సా ధారణంగా మారాయి. కంచికచెర్ల నుండి గొట్టుము క్క ల గ్రామం వెళ్లేందుకు సిమెంటు రహదారి రెండు కోట్ల పది లక్షల రూపాయలు పంచాయతీరాజ్ నిధులతో నిర్మాణం జరిగింది. విజయ రాణి కాన్వెంట్ సమీపం నుండి మోడల్ కాలనీ వరకు నిర్మించిన సిమెంట్ రో డ్డు పలుచోట్ల పగుళ్ళు రావడమే కాక సిమెంటు రోడ్డు మధ్య జాయింట్ నాలుగు అంగుళాల వెడల్పుగా చీ లిపోయింది. నాణ్యత ప్రమాణాలు, నిబంధనలు పా టించకుండా పనులు చేస్తున్నారని సిమెంటు రోడ్డు ని ర్మాణం జరుగుతున్న సమయంలోనే స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేసి పనులు అడ్డుకున్నారు. దీనికి తోడు రోడ్డుపై మట్టి కట్టలు వేసి క్యూరింగ్ అయ్యేందు కు నీరు పోయకపోవడంతో పగుళ్లు ఏర్పడుతున్నా యని స్థానికులు ఎంత చెప్పినా పట్టించుకునే అధికా రులు కరువయ్యారు. ది 2018 సంవత్సరం డిసెంబర్ 5వ తేదీన అప్పటి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య చేతులమీదుగా సిమెంట్ రోడ్డు శంకుస్థాపన జరిగింది. అనంతరం నిర్మాణం లోపభూ యిష్టంగా జరుగుతుందని చెప్పినప్పటికీ సదరు కాం ట్రాక్టర్ వినిపించు కున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం సి మెంటు రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది రాత్రి సమ యంలో సిమెంటు రోడ్డు మధ్యభాగంలో వెళ్తున్న ద్వి చక్ర వాహనాల చక్రాలు జాయింట్ నాలుగు అంగు ళా లు వెడల్పు రావడంతో గుంటలలో ఇరుక్కొని ప్రమా దాలు జరుగుతున్నాయి. సిసి రోడ్డు వేయాలంటే ని బంధనల మేరకు మొదట మట్టి రోడ్డును తవ్వి పెకి లించాలి. దానిపై మొరం పోసి రోలర్‌తో తొక్కించాలి. అలా రోడ్డును చదును చేసి దానిపై కంకర పోయాలి. రెండున్నర అంగుళాల మందంతో కంకర పోసి మళ్లీ దాన్ని రోలర్‌తో తొక్కించాలి. ఆ తర్వాత ఎనిమిది లే క పది అడుగుల వెడల్పుతో అతుకులు లేని పాలిథి న్ కవర్ వేసి దానిపై ఏడు అంగుళాల మందంతో సి మెంట్, కంకర, ఇసుక మిశ్రమం పోసి రోడ్డు ఏర్పాటు చేయాలి. దానిని 20 రోజుల పాటు నీళ్లతో క్యూరింగ్ చేయాలి. ఇరుపక్కల గ్రావెల్ మట్టితో బెడ్ లను ఏ ర్పాటు చేయాలి .ఈ పనులు ఇంజినీరు పర్యవేక్షణ లో సాగాలి. అప్పుడు ఆ రోడ్డు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడుతుంది. నిధులు ఇచ్చారు నా ణ్యత గురించి పట్టించుకునే వారు ఎవరుపెద్ద ఎత్తున పంచాయతీరాజ్ శాఖ నిధులు దుర్వినియోగం జరిగి నాఅధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. కంచికచర్ల నుండి గొట్టుముక్కల వెళ్లేం దుకు సరైన రహదారి లేక అవస్థలు పడ్డ ప్రజలు ఇక నైనా సిసి రోడ్లపై తిరుగుదామనుకుంటే నాణ్యత లో పంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు మూన్నాళ్ల ముచ్చ టగానే మిగిలిపోయేలా ఉ ందంటున్నారు స్థానికులు. సిమెంట్ రోడ్డుపై వచ్చిన పగుళ్ళు ఈనాటివి కావని సిమెంటు రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడే పగుళ్లు గుర్తించామని అధికారులు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. సిమెంటు రోడ్డు పగుళ్ళ విష యమై పంచాయతీరాజ్ జేఈను పలుమార్లు చర వా ణిలో సంప్రదించినప్పటికీ ఆయన నుండి ఎటువంటి సమాధానం లేదు.

## పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన 9 వార్డ్ సచివాలయ అడ్మిన్..



నరసరావుపేట, జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలోని యెస్.ఆర్.కె.టి కాలనీ కి చెందిన షేక్. నాగుల్ మీరా అనే వ్యక్తి కడు పేద కుటుంబం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.కాగా మీరా కుమార్తె కు వివాహం చేయటానికి అనేక ఇబ్బందులు పడుతున్నాడు అని తెలుసుకున్న 9 వార్డ్ సచివాలయ అడ్మిన్ ,మరియు సిబ్బంది ఆమె వివాహ సహాయార్థం బంగారు ఉంగరాన్ని మునిసిపల్ కమిషనర్ చేతుల మీదుగా పెళ్లి కుమార్తె తండ్రి అయిన నాగుల్ మీరా కు అందించారు.

## టూ టౌన్ సీఐ వెంకట్రావు ను కలిసిన శుభాకాంక్షలు తెలిపిన మీరయ్య మాదిగ



నరసరావుపేట, జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట టూ టౌన్ సిఐ వెంకట్రావు కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నరసరావుపేట మండల ఇంచార్జ్ చింతిరాల మీరయ్య మాదిగ .శుక్రవారం పట్టణ టూ టౌన్ సిఐ వెంకట్రావును నరసరావుపేట మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి చింతిరాల మీరయ్య మాదిగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ నరసరావుపేట టూ టౌన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించాలని. పోలీసు స్టేషన్ కు వచ్చే పేదలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.





## లాక్‌డౌన్ సమయంలో నిరుపేదలకు మన వంతు సహాయ సహకారాలు అందించాలి:టూ టౌన్ సిఐ వెంకట్రావు

నరసరావుపేట,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని నిరుపేదలకు మన వంతు సహాయ సహకారాలు అందించాలని నరసరావుపేట టూ టౌన్ సిఐ వెంకట్రావు అన్నారు.నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పరిధి లోని నిరు పేదలకు బిర్యాని ప్యాకెట్లు అందజేసిన నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సిఐ వెంకట్రావు శుక్రవారం నిరుపేదల కు బిర్యానీ ప్యాకెట్లను రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు చేతుమీదుగా అందజేశారు. .ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఖాదర్ బాషా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని ఇందులో భాగంగా నన్ను కూడా కార్యక్రమంలో పాల్గొనేలా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా మాట్లాడుతూ నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లో పేదవాడి ఆకలి చావు రాకూడదని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడలలో నడిచి ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ఆజమాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు

వేటపాలెం, జూన్ 18 (ప్రజాపాలన) మండలంలో నిర్మాణ దశలో ఉన్న పలు సచివాలయాలను శుక్రవారం అధికారులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో కె నేతాజీ మాట్లాడుతూ భవన నిర్మాణ పక్షోత్సవాల భాగంగా కొత్తపేట పంచాయతి పలు నిర్మాణ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే చేపట్టవలసిన పలు అభివృధి పనులపై సమీక్షలు నిర్వహించి, ఇంకా ప్రారంభం కాని పలు నిర్మాణాలను త్వరలోనే ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఎస్ శేషయ్య, ఎఈ నాగేంద్రరావు, కోతపేట కార్యదర్శి గౌస్ మొహినుద్దిన్, తదితరులు పాల్గొన్నారు



## పేదల పక్షపాతి గా పేరుపొందిన నల్లపు శ్రీ నివాసరా వుకి, ఏపీడిగా పదోన్నతి



పెనుగంచిప్రోలుజూన్18ప్రజాపాలన: మండల పరి ధిలోనవాబుపేట గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న ప నిని ఏపీడి నల్లపు శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 13 సంవత్సరాలుగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పై అధికారుల సూచనలు,సలహాల మేరకు కూలీలకు, శ క్తివంచన లేకుండా పనులు కల్పిస్తూ, దినసరి వేతనం కూలీలకు తగ్గకుండా, పనులు కల్పిస్తున్నట్లు తెలియ జేశారు.ఏ విధమైన అవకతవకలకు అవకాశం అనేదే లేకుండా పేదల పక్షపాతి గా పేరుపొందిన నల్లపు శ్రీ నివాసరావు, ఏపీడిగా పదోన్నతి పొందిన తరువాత మొదటి సారి నవాబుపేట గ్రామానికి విచ్చేసారు.మ హాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన నిమిత్తం విచ్చేసి, కూలీలకు కరో నా పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచన లు ఇచ్చారు.గతంలో ఈసీగా ఉన్న సమయంలో, న వాబుపేట గ్రామంలో పార్కు అభివృద్ధి, అన్ని డొంక రో డ్లుకు గ్రావెల్ వేయడంలోను, ప్రభుత్వ స్థలాలకు మ ట్టితోలించి అభివృద్ధి పరిచి మరియు పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు మేరక తోలేవరకు ఎన్నో అభివృద్ధి వ నులుకు సహకరించి,అదే క్రమంలో నేడు పదోన్నతి పొందిన ఎపిడి శ్రీనివాసరావు మరియు ఈసీ హను మంతురావు నవాబుపేట రావడం చాలా సంతోషక రముగా ఉన్నదని గ్రామం వైస్సార్సీపీ నాయకులు గింజువల్లి శ్రీనివాసరావు, నవాబుపేట గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు మేరీ, ఫీల్డ్ అసిస్టెంట్ వై.లక్ష్మి, హను మం తరావు కొనియాడారు.అనంతరం నూతన ఏపీడి న ల్లపు శ్రీనివాసరావు కి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.

## పెంచిన డీజల్,పెట్రోలు నిత్యావసర ధరలు తగ్గించాలి



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పెంచిన డీజల్ పెట్రోల్ నిత్యావసర సరుకులు దరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పొన్నూరు లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. వివిధ డిమాండ్లు తో కూడిన వినతిపత్రం తహశీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ,సీపీఐ, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ అంగలకుదురు దుర్గా భవాని మాట్లాడుత్తు కరోనా విపత్తు కారణంగా ప్రజలు చాల అవస్థలు పడుతున్నారన్నారు. పుటకు గడవని పరిస్థితి నెలకొని ఉందని కేంద్రం రాష్ట ప్రభుత్వాలు మొండి వైకరి వలన అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా చీటికి మాటికి డీజల్ పెట్రోల్ దరలు పెంచడం చాలదారుణం అన్నారు. అదే విదంగా నిత్యవరసరుకులు ప్రతిది విచ్చలవిడిగ పెంచి ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారని ఆమె కేంద్ర రాష్ట ప్రభుత్వాలను విమర్శించారు. ఈ ప్రబుత్వాలవలన దేశ రాష్ట ప్రజల కు ఒరిగింది ఏమిలేదు అని దుయ్యపట్టారు. కరోన వైరస్ బారిన పడిన వారి కుంటుంబాలకు ఆదు కోవడంలో ప్రబుత్వాలు గోరంగా విపలం అయ్యాయన్నారు. ఈ సందర్భంగా డీజల్ పెట్రోలు నిత్యావసర దరలు తగ్గించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ డి.పద్మనాభుడు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ వర్గ సభ్యులు తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు రావూరి సుగుణ, సంధ్యారాణి, కల్యాణి,రమణ,తిరుపతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రివర్గంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు చోటు కల్పించాలి

**మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి**



గుంటూరు,జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: :కేంద్ర మంత్రివర్గ విస్తరణలో ఏపి కి ప్రాధాన్యత కల్పించనున్నట్లు కసరత్తులు జరుగుతున్న నేపథ్యంలో మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్ కేంద్రమంత్రి వర్గ విస్తరణలో కన్నా లక్ష్మీ నారాయణ కి ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొర్రపాటి మాట్లాడుతూ గతంలో సుధీర్ఘకాలం మంత్రిగా అనేక శాఖలు భాధ్యతాయుతంగా నిర్వహించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలు కమిటీ కి ఛైర్మన్ గా చేసి శభాష్ అనిపించుకున్నారని.అప్పట్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా రేసులో కెళ్ళిన దమ్మున్న నాయకుడని.వంద మంది చంద్రబాబు నాయుడులు వంద మంది జగన్ మోహన్ రెడ్డి ను ఈ రాష్ట్రంలో ఏ సామాన్యుడు కూడా కలవలేడు కానీ ఒక్క కన్నా లక్ష్మీ నారాయణ ని మాత్రం సామాన్యులు, కార్యకర్తలు కూడా నేరుగా ఆయన కార్యాలయానికి వెళ్ళి సమస్యలు చెప్పుకునేలా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమై నడిచే నాయకులని అన్నారు..నవ్యాంధ్ర బిజెపిలో పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యే పేపర్ పులలకు కాకుండా ప్రజాదరణ పక్కా మాస్ ఫాలోయింగ్ ఉన్న కన్నా వంటి ప్రజా పులులకు కేంద్ర కేబినెట్ లో అవకాశమిస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపి మరలా అధికారంలోకి రావడం తధ్యమని.ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విస్తరించి ఉన్నారని ఇక్కడ బిజెపి స్టాండ్ పక్క రాష్ట్రాలలో స్థానికంగా పరోక్ష ప్రచారంతో భారీ ఓటు బ్యాంకును ప్రభావితం చేస్తుందనడంలో అతిశయోక్తిలేదని.ఇప్పటికే రాష్ట్ర అధ్యక్ష పదవిలో కొనసాగిన రెండేళ్ళలో రెండు ప్రాంతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించి బిజెపి ని ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టడంలో ఎనలేని కృషి చేశారని.కాపు సామాజిక వర్గంలోనే కాక ఇతర సామాజిక వర్గాల అండదండూలూ మెండుగా ఉన్న నాయకులని.కావాలంటే ఈ రాష్ట్రంలో ఏ బిజెపి నాయకుని వెంటైనా ఇతర సామాజిక వర్గాల నేతలు లేదా కనీసం సొంత సామాజిక వర్గ నేతలైనా ఉన్నారో లేదో పరిశీలించవచ్చని.ఇప్పటికే బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఎలగైనా ఓడించేందుకు కాంగ్రెస్ మిత్ర పక్షాలు బిజెపి పై ప్రజల్లో వ్యతిరేకత తీసుకువచ్చేందకు కఠోర శ్రమ చేస్తున్నారని రానున్న మూడేళ్ళ ఎన్నికలలో మరలా బిజెపి గెలవాలంటే ఇటువంటి మూలవిరాట్ లకు స్థానం కల్పిస్తే బాగుంటుందని తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ మిత్ర పక్షాలకు చెక్ పెట్టినట్లుగా ఉంటుందని.రామ లక్ష్మణుల వంటి మోడీ అమిత్షా గార్ల కొలువులో ఏపి చరిత్రలో బిజెపి ని ట్రెండ్ సెట్టర్ గా నిలబెట్టిన ఆంజనేయ స్వామి వంటి బలమైన కన్నా లక్ష్మీ నారాయణ కి కూడా చోటు కల్పిస్తారని యావత్ నవ్యాంధ్ర ప్రజలు బిజెపి కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని. భారత ప్రధాని నరేంద్ర మోడీ కి, బాద్ షా అమిత్షా కి జెపి నడ్డా కి గౌరవంగా విన్నవించనున్నట్లు కొర్రపాటి తెలిపారు.

## నాటు సారా స్వాధీనం:టూ టౌన్ సి.ఐ వెంకట్రావు

నరసరావుపేట, జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలోని ఆవుల సత్రం వద్ద ఓ వ్యక్తి నాటు సారా అమ్ముతున్నారు అని అందిన సమాచారం మేరకు దాడి చేసి పఠాన్ సుభాని అనే వ్యక్తి నుండి ఆరు లీటర్ల నాటు సారా పట్టుకున్నట్లు సి.ఐ వెంకట్రావు,యెస్.ఐ రబ్బానిఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ చట్టవ్యతిరేకమైన చర్యలకు ఎవరైనా పాల్పడిన,గుట్కా ,పాన్ పరగ్ వంటివి అమ్మిన అటువంటి వారి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఈ సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.



## మామిడి కాయలు ఆటో బోల్తా..తప్పిన ప్రాణనష్టం



మద్రిపూడి,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):మండల కేంద్రమైన మద్రిపూడి నుండి వల్లాయి పాలెం వెళ్లే రోడ్డులో 2వ నెంబర్ కిలో మీటరు రాయి వద్ద శుక్రవారం ఉదయం 10 గంటల సమయములో మామిడికాయల లోడుతో వెళు తున్న ట్రాలీ ఆటో రోడ్డు మార్జిన్ లోని సైడు కాలువలో అదుపుతప్పి పల్టీ కొట్టింది. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ప్రమాదానికి గురైన ఆటో ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఆటోలో మామిడికాయలు పూర్తిగా దెబ్బతిన్నాయి, ఈ ప్రమాదం వల్ల నాకు జీవనాధారమైన ఆటో దెబ్బ తినడం తోపాటు మామిడికాయలు దెబ్బ తినడంతో సుమారు 50 వేల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు కృష్ణ తెలిపాడు.ఈ ఆటో దర్శి ప్రాంతానికి చెందినదని బాధితుడు తెలిపాడు.

## కరోనాతో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి:టిడిపి నిరసన



ఒంగోలు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కరోనా నివారణలో పూర్తిగా వైఫల్యం చెందిన కారణంగా కోవిడ్ బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని శుక్రవారం ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ "వ్యాక్సిన్ ఫంపిణీని వేగవంతం చెయాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని, కరోనా కారణంగా ఉపాది కోల్పోయిన పేద కుటుంబాలకు 10 వేలు ఆర్థిక సహాయం చేయాలని,కరోనా మృతుల కుటుంబాలకు 10లక్షలు, బ్లాక్ ఫంగస్ మృతుల కుటుంబాలకు 20 లక్షలు, ఆక్సిజన్ మరణాలకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఒంగోలు డి.ఆర్.ఓ గారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు నావురి కుమార్, నగర తె.దే.పా కార్పొరేటర్ లు దాచర్ల వెంకటరమణయ్య, అంబూరి శ్రీనివాసులు, తిప్పరమల్లి రవితేజ, సీనియర్ నాయకులు పాతూరి పుల్లయ్య చౌదరి, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, ఎద్దు శశికాంత్ భూషణ్, చుండి శ్యాం, బండారు మదన్, ఉండవల్లి రాము, పూసపాటి జాలిరెడ్డి, ముత్తన శ్రీనివాసరావు, అవిజా ఏడుకొండలు, మామిళ్ల పవన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కరోనా కట్టడి కమిటీలు -జిల్లా కలెక్టర్ జె.నివాస్

విజయవాడ , జూన్ 17 జిల్లాలో ఇంతవరకు 17.09 లక్షల కోవిడ్ పరీక్షలు నిర్వహించాం లి , " ఇప్పటి వరకు 11.91 లక్షల మంది కోవిడ్ టీకాలు పొందారు . .... లి గ్రామ స్థాయిలో సర్వేలెన్స్ బృందాలు ఏర్పాటు లి గ్రామాల్లో కరోనా కట్టడి కమిటీలు లి లిలి జిల్లా కలెక్టర్ జె.నివాస్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో కరోనా వ్యాప్తి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టరు జె.నివాస్ తెలిపారు . గురువారం రాత్రి వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ , వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ డా.కాటంనేని భాస్కర్ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు నివాస్ జిల్లా కు సంబందించిన కోవిడ్ సమాచారాన్ని వివరిస్తూ జిల్లాలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కరోనా కట్టడికి నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు . జిల్లాలో మే మొదటి వారంలో అర్బన్ ప్రాంతాల్లో 55 శాతం , గ్రామీణ ప్రాంతాల్లో 45 శాతం కోవిడ్ కేసులు నమోదు కాగా జూన్ మూడవ వారంలో గ్రామీణ ప్రాంతాల్లో 77.30 శాతం , అర్బన్ ప్రాంతంలో 22.70 శాతం కేసులు నమోదయ్యాయన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో కరోనా కట్టడికి గ్రామ స్థాయిలో సర్వ్ లెన్స్ టీమ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్న మన్నారు . గ్రామ సర్పంచ్ , ఇతర గ్రామస్థాయి సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేసి కోవిడ్ పై ప్రజలను మరింత అవగాహన కలిగించే చర్యలు చేపట్టామన్నారు . పెనమలూరు , విజయవాడ రూరల్ , కంకిపాడు , కంచికచర్ల , తొట్లవల్లూరు మండలతో పాటు జగ్గయ్యపేట అర్బన్ లో 15 శాతం మించి పాజిటివ్ రేటు వుందన్నారు . విజయవాడ అర్బన్లో 14.39 శాతం పాజిటివ్ రేట్ వుందని వివరించారు . జిల్లాలో 44 ఆస్పత్రుల్లో 3584 టెడ్స్ అందుబాటులో ఉండగా 1231 మంది చికిత్స పొందుతున్నారన్నారు . ప్రస్తుతం 94 ఐసీయూ టెడ్స్ , 1123 ఆక్సీజన్ బెడ్స్ .1136 సాధారణ బెడ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు . జిల్లాలో ఇంతవరకు 11,91,806 మంది కోవిడ్ టీకాలు వేసుకున్న రన్నారు . జిల్లాలో ఇప్పటి వరకు 17,09,569 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహింరన్నారు . ప్రస్తుతం పాజిటివ్ రేటు 5.66 శాతం వుందన్నారు . నమోదైన పాజిటివ్ కేసుల్లో మరణించిన వారి సంఖ్య 1.06 శాతంగా ఉందని కలెక్టరు తెలిపారు .



# మెప్మా లో కోట్ల రూ.ల కుంభకోణం

### 15 నకిలీ గ్రూపుల పేరుతో రెండు కోట్ల రుణాలు
### 40 లక్ష రూపాయలు సబ్సిడీ స్వాహ
### నలుగురు మహిళల నిర్వాహకం
### అధికారుల అండతో సంతకాలు ఫోర్జరీ

ఉయ్యూరు,ప్రజాపాలన ప్రతినిధి: మెప్మా లో నకిలీ గ్రూపులు సృష్టించి అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణాలు తీసుకుని నలుగురు మహిళలు మోసాలకు పాల్పడిన ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఉయ్యూరు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో ఓ ఎస్. ఎల్. ఎఫ్. లీడర్ మెరపల పార్వతి అనే మహిళ సూత్రధారిగా పాత్రధారిగా దాదాపు పదిహేను నకిలీ గ్రూపులు సృష్టించి ఒక్కో గ్రూప్ కు 10 లక్షల రుణాలు తీసుకుని సభ్యులుగా ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు రుణాలిచ్చి మిగిలిన ఏడు లక్షల రూపాయల రుణం పార్వతి మరో ముగ్గురు లీడర్లు తీసుకున్నారని సమాచారం. మెప్మా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి బ్యాంకు అధికారులను మోసం చేసి, నాబార్డ్ పేరుతో కలెక్ట్ చేసిన ఆధార్ కార్డు నెంబర్ లు వేసి కొన్ని బ్యాంకులలో నకిలీ గ్రూపులు సృష్టించి దాదాపు రెండు కోట్ల రుణాలు తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బ్యాంకులలో మేనేజర్లను మాయ చేసి ఈ రుణాలు పొందినట్లు సమాచారం. వేరే బ్యాంకులలో కట్టే లోన్ ట్రాన్సాక్షన్ డాక్యుమెంట్లను సృష్టించి బ్యాంకుల యొక్క స్టాంపులు కూడా వేసి రుణం పొంది బ్యాంకులను కూడా మోసం చేసినట్లు సమాచారం. సేకరించిన వివరాల ప్రకారం మణి గ్రూప్, శ్రీ విఘ్నేశ్వర గ్రూప్, సాయి 2, సాయి 3, లక్ష్మీ భవాని, మదీనా 2, శ్రీ సాయి బాలాజీ 2, రోషిని 2, శ్రీ దత్త, భవాని 2, జేజమ్మ లాంటి పేర్లతో సభ్యులను సృష్టించి గ్రూపు క్రియేట్ చేసి, ఈ గ్రూపులో పేరుతో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఒక్కొక్క గ్రూపు పేరుతో 10 లక్షల రూపాయలు రుణం పొంది గ్రూపు సభ్యుల పదిమందికి ఒక్కొక్కరికి ముప్పై వేలు ఇచ్చి మిగిలిన ఏడు లక్షల రూపాయలు రుణాన్ని పార్వతి అనే వీరమ్మతల్లి ఎస్ ఎల్ ఎస్ లీడర్ తీసుకుని ఉయ్యూరు మెప్మా ను గాడి తప్పించి అధికారులకు లంచాలు ఇచ్చి సబ్సిడీల పేరుతో ఎన్యులేమ్ వడ్డీల పేరుతో, పసుపు కుంకుమ రుణాల పేరుతో సుమారు 40 లక్షల రూపాయలు వరకు స్వాహా చేసినట్లు సమాచారం. ఇదంతా కూడా అధికారులకు లంచాలు ఇచ్చి మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సబ్సిడీల పేరుతో ప్రజల సొమ్మును స్వాహా చేసిన పార్వతి అనే మహిళ నాకేంటి రాజకీయ అండదండలు ఉన్నాయి అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దాదాపు 70 లక్షల రూపాయల రుణం ఆ ఒక్క మహిళే తీసుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ యొక్క గ్రూపుల సృష్టికి కి శ్రీ శివ పార్వతి ఎస్. ఎల్. ఎఫ్ .లీడర్ గౌతమి, జేజమ్మ ఎస్.ఎం.ఎస్ లీడర్ మా కాని దుర్గ,సాయి వీరమ్మ తల్లి ఆర్.పి మహాలక్ష్మి,శ్రీ మహాలక్ష్మీ గ్రూప్ ఆర్.పి అనేవారు సహకరించినట్లు సమాచారం. ఉయ్యూరు నకిలీ గ్రూపులు సృష్టించి అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కోట్ల రూపాయల రుణాలు పొంది ఎగవేతకు కూడా పాల్పడుతున్నట్లు సమాచారం.

నకిలీ గ్రూపులు సృష్టించి రుణాలు పొంది గ్రూపుల పేరుతో వడ్డీలు, పసుపు కుంకుమ సబ్సిడీ రుణాలు, పొందిన విషయాలపై జిల్లా అధికారులు స్పందించి విచారణ జరిపి గాడితప్పిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ గాడిలో పెట్టాలని అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ గ్రూపులు సృష్టించి దర్జాగా జీవిస్తున్న మహిళలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కోవిడ్ వైద్య సిబ్బందికి జీతాల చెల్లింపుకు చర్యలు:కలెక్టర్ ప్రవీణ్ కుమార్



ఒంగోలు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):కోవిడ్ సమయంలో ప్రత్యేకంగా నియమించిన వైద్య సిబ్బందికి జీతాలు పెండింగ్ లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవనం లోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రత్యేక నిబంధనల కింద భర్తీయైన వైద్యులు, నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బందికి విధుల కేటాయింపుతో పాటు జీతాల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంపై ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సేవలందిస్తున్న వీరికి జీతాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొందరికి రెండు, మూడు నెలలుగా జీతాలు అందక పోవడంపై కలెక్టర్ ప్రశ్నించారు. ఆధార్ కార్డులు, బ్యాంకు వివరాలు సకాలంలో తమకు అందక పోవడం, వీటిని సర్వర్ లో అప్ లోడ్ చేస్తున్నప్పుడు సాంకేతిక సమస్యలు ఎదురు కావడాన్ని దీనికి కారణాలుగా అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొంత మంది సిబ్బంది హాజరు వివరాలు కూడా సకాలంలో అందడం లేదని అధికారులు తెలుపగా, ఆ సిబ్బంది పనిచేస్తున్న ఆసుపత్రుల మెడికల్ ఆఫీసర్, సూపరింటెండెంట్, కోవిడ్ కేర్ సెంటర్ల నోడల్ అధికారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.కోవిడ్ ప్రత్యేక నిబంధనల కింద భర్తీ అయిన వారి వివరాలు,హొదా, పనిచేస్తున్న ప్రాంతంతదితర వివరాలను తనకు కూడా సమర్పించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్,డి.యం. హెచ్.ఒ డాక్టర్ రత్నావళి, జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రీరాములు,జిల్లా ఆడిట్ అధికారి ఉమామహేశ్వరరావు, జిజిహెచ్ డిడి మంజుల, ఎడి లక్ష్మీ కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పన్నుల భారమేసి సామాన్యుడి నడ్డి విరుస్తున్న నరేంద్ర మోడీ:వామపక్ష పార్టీల ఆరోపణ



కందుకూరు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యుల నడ్డివిరిచే ఆర్థిక భారం మోపుతోందని ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు బి సురేష్ బాబు అన్నారు .దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంపును నిరసిస్తూ శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ ధరలు లెక్కకు మించినన్నిసార్లు పెరిగాయని విమర్శించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగకపోయినా కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నదని అన్నారు. తానేమి తక్కువ కాదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెత్త పన్ను నీటి పన్ను ఆస్తి ఆధారిత పన్నులను పెంపుతూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతుందని విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు ఓ రామ కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించే వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు .ఈ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి మాలకొండయ్య ఏ ఐ టి యు సి కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు పి బాలకోటయ్య ఏఐవైఎఫ్ కందుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు కే హరి బాబు ఏ ఐ టి యు సి నాయకులు బి బాల బ్రహ్మచారి ఎం సుభాన్ మహిళా సమాఖ్య నాయకురాలు మాధవి సిపిఎం నాయకులు ఎస్ ఏ గౌస్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## తోట త్రిమూర్తులుకి ఇచ్చిన ఎమ్మెల్సీ వెంటనే రద్దుచేయాలి - దళిత ప్రజా సంఘాలు డిమాండ్



చీరాల(ఒంగోలు) : తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం మండలం, వెంకటాపురం గ్రామ దళితులను శిరోముండనం చేసి, దళిత ద్రోహిగా ముద్రపడిన, తోట.త్రిమూర్తులును వైఎస్ఆర్పార్టీ ఎమ్మెల్సీపదవిని ఇచ్చి సత్కరించడాన్ని దళిత ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తు.అంబేద్కర్ బొమ్మ దగ్గర దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేసును నీరు కారుస్తూ విచారణకు రాకుండా అడ్డుపడుతున్నారన్నారు. ప్రజాదర్బార్లో ఇజ్రాయిల్ అనే యువకుడుని దుర్భాషలాడగా, అతను చెప్పుతో కొట్టబోతే, ఇజ్రాయెల్ ను హత్య చేయించడం కోసం, ఓ నలుగురిని పురమాయించి దాడి చేయించాడని, ఆ కేసులో ఏ వన్ ముద్దాయిగా ఉన్నాదని, అంతే కాకుండా ఇతని మీద ఎన్నో కేసులు ఉన్నా, ఇటువంటి అరాచకవాది, దళిత ద్రోహి అయినటువంటి, తోట త్రిమూర్తులుకి ఇచ్చిన ఎమ్మెల్సీ వెంటనే రద్దుచేయాలని, దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.లేకుంటే వివిధ రకాల పద్ధతుల్లో, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, బలహీనవర్గాల సమైక్య రాష్ట్ర కన్వీనర్ గోసాల ఆశీర్వాదం, దళిత కులాలఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పులిపాటి రాజు, ఎరుకల హక్కుల పోరాట సమితి ఎం మోహన్ కుమార్ ధర్మ, ప్రజా వేదిక గుమ్మడి ఏసురత్నం, సిపిఎం మేడ.వెంకటరావు, సీఐటీయూ బత్తులసామిల్, బిఎస్పి దుడ్డు భాస్కరరావు, ముస్లింహక్కుల పరిరక్షణసమితి అబ్దుల్ రహీం, ఎమ్మార్పీఎస్ లక్ష్మీనరసయ్య, బిఎస్పి రవి, ఆరె.సుబ్బరామిరెడ్డి, గోసాల.సుధాకర్, మౌలాలి, కొప్పోలు.సౌరి,దుడ్డు.వందనం తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ నియంత్రణకు సమిష్టి కృషి చేయండి

జిల్లా కోవిడ్ ప్రత్యేకాధికారి, ప్రభుత్వ కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడి

ఒంగోలు,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):జిల్లాలో కోవిడ్ నియంత్రణకు సమిష్టి కృషి చేయాలని ప్రభుత్వ కార్యదర్శి, జిల్లా కోవిడ్ ప్రత్యేకాధికారి ఆర్పీ సిసోడియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు ఎన్ఎస్ పీ అతిథి గృహంలో రాష్ట్ర కోవిడ్ ప్రత్యేకాధికారి కోవిడ్ నియంత్రణ, కోవిడ్ కంటైన్మెంట్ ప్లానింగ్ పై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో కోవిడ్ కంటైన్మెంట్ జోన్లలో కోవిడ్ నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోఎక్కువ శాతం కోవిడ్ పరీక్షలు జరపా లన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్లు జె.వెంకట మురళి, టీఎస్ చేతన్, ఒంగోలు ఆర్డీవో ప్రభాకరరెడ్డి, తహసీల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలతో బిజీగా గడిపిన కరణం వెంకటేష్ బాబు

చీరాల,జూన్18(ప్రజాపాలన ప్రతినిధి):చీరాల విచ్చేసిన వైయస్సార్సీపి యువనేత కరణం వెంకటేష్ బాబుశుక్రవారం పలు కార్యక్రమాలతో బిజీగా గడిపారు. స్థానిక దండు బాట రోడ్డు లో లక్ష్మీదేవి అమ్మవారి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమంలో వెంకటేష్ బాబు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 25 వ వార్డు వైసీపీ నాయకులు కాసాని రాము ఇంటికి వెళ్లి పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన రామును కలసి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. తదనంతరం 24 వ వార్డు నందు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయిన బాధితులను పరామర్శించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన నిత్యవసర వస్తువులను వెంకటేష్ బాబు అధికారులతో కలిసి అందజేశారు. ఇదే క్రమంలో పట్టణంలోని పలువురు వైసీపీ నాయకులను కలసి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్య క్రమాలలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్ బాబు, స్థానిక పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్ లు, అధికారులు పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో అధిక ధరలకు నిరసనగా చీరాలలో ధర్నా

చీరాల(ఒంగోలు) : రోజురోజుకు పెరిగిపోతున్న పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు, నిత్యావసర నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను వ్యతిరేకిస్తూ, సీపీఎం ఆధ్వర్యంలో చీరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట నాయకులు కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కరోనా కష్టకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ రకాల వస్తువుల ధరలు పెంచి, ప్రజలపై భారాలు మోపుతున్నారని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో, ధరలు తగ్గిస్తామని నమ్మ బలికి, అధికారంలోకి వచ్చిన బీజేపీ, ప్రజలను నయ వంచనకు గురిచేస్తూ, ప్రజల పై భారాలు మోపుతూ కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను దోచి పెడుతుంది అని అన్నారు. పెంచిన పెట్రోలు డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, కరోనా లాక్ డౌన్లో ఆదాయ పన్ను పరిధిలోకి రాని ప్రతి కుటుంబానికి చౌకడాపోల ద్వారా, నిత్యావసర సరుకులు అందించాలని, ప్రతి కుటుంబానికి నెలకు రు.7500/- ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణాల్లో విధించిన చెత్తపన్ను, ఇంటిపన్నులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమానికి సీపీఎం ఏరియా కార్యదర్శి నలతోటి బాబూరావు అధ్యక్షత వహించగా, పార్టీ నాయకులు ఎమ్.వసంతరావు, పి.కొండయ్య , ఎల్.జయరాజు, నారపరెడ్డి, పి. ఆడిసంకర్. జి.సుధాకర్, శివరాజు, కె. నీలాంబరం, ఎమ్.సత్యమూర్తి, ఎమ్.అయ్యపరెడ్డి, బి.వెంకటకుమార్, కె రాజలు మరియు సీపీఐ నాయకులు ఎమ్.వెంకటరావు, బి.సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో ప్రజారోగ్యం:డా.చదలవాడ అరవింద బాబు

ఆసుపత్రులలో వైద్య సౌకర్యాల కల్పనలో వైఫల్యం

బ్లాక్ ఫంగస్ మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షలు, ఆక్సిజన్ మరణాలకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి

తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించాలి

అన్న క్యాంటీన్ లను వెంటనే తెరవాలి

కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి 50 లక్షల బీమా సౌకర్యం కల్పించింది. అదే విధంగా ఏపీ జర్నలిస్టులను కారోనా వారియర్స్ గా గుర్తించి వారికి కూడా బీమా సౌకర్యం కల్పించా

నరసరావుపేట సబ్-కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు






నరసరావుపేట, జూన్ 18, ప్రజాపాలన ప్రతినిధి: ఆసుపత్రులలో వైద్య సదుపాయాలు సరిగా లేకపోవటంతో వేలాది మంది మరణించారని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డా.చదలవాడ అరవిందబాబు. శుక్రవారం దాని సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . రాష్ట్రంలో వ్యాక్సిన్ పంపిణీని వేగవంతం చేయాలని, కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన పేదలకు తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలని, ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, బ్లాక్ ఫంగస్ మృతులకు రూ.20 లక్షలు, ఆక్సిజన్ మరణాలకు రూ.25 లక్షలు నష్టపరిహారం అందించాలని నరసరావుపేట సబ్ కలెక్టర్ అధికారికి డా??చదలవాడ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ కరోనా కట్టడికి వ్యాక్సినే ఏకైక మార్గమని తెలిపారు.ఈ విషయం తెలిసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే అంతటా గందరగోళం నెలకొందన్నారు .కేంద్రం 65 లక్షల డోసుల టీకా ఇవ్వగా, ప్రభుత్వం కేవలం 26 లక్షల డోసులే వినియోగించిందని, మిగిలిన్ వ్యాక్సిన్ వృథాగా పోయిందని పేర్కొన్నారు.ఇప్పటి వరకూ ఫ్రంట్ లైన్ వారియర్స్ కు కూడా పూర్తిగా టీకా అందలేదన్నారు.మొదటి డోసు కోసం లక్షలాది మంది నిరీక్షిస్తున్నారను, మొదటి డోసు వేసుకున్న వారికి సమయానికి రెండో డోసు దొరకని పరిస్థితి నెలకొందని చెప్పారు.కరోనా విపత్తు కారణంగా సుమారు కోటి కుటుంబాల ఉపాధి దెబ్బతిందని, పేద, మధ్య తరగతి ప్రజలు పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించింది ఆవేదనను వ్యక్తం చేశారు.దేశంలోని ఇతర రాష్ట్రాలు ఉపాధి కోల్పోయిన పేదల కోసం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ఆదుకోగా, పెద్దలను కోల్పోయిన ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎటువంటి ఆర్థిక ప్యాకేజీని అమలు చేయడంలేదని డా.చదలవాడ ధ్వజమెత్తారు.కరోనా మృతుల అంత్యక్రియలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15,000 సాయం పేదలకు చేరడంలేదన్నారు.ఉపాధి కోల్పోయిన ప్రజలపై పన్నుల భారం మోపడంతో వారి జీవనం మరింత కష్టంగా మారిందని తెలిపారు.ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కరోనా బాధితులను, ఉపాధి కోల్పోయిన వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేస్తోందన్నారు.టీడీపీ హయాంలో అమలు చేసిన చంద్రన్న బీమా కొనసాగి ఉంటే మరణించిన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల వచ్చి ఉండేవన్నారు.ప్రతి కోవిడ్ మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలని,ఆక్సిజన్ మరణాలన్నింటికీ ప్రభుత్వానిదే బాధ్యతని,మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం చెల్లించాలన్నారు.కోవిడ్ కారణంగా ఉపాధి కరువైన పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం,జీవనోపాధి కోల్పోయిన ప్రైవేటు ఉపాధ్యాయులు, భవన నిర్మాణ కార్మికులు,చిరువ్యాపారులు, వృత్తిదారులకు రూ.10 వేలు, రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అధికార యంత్రాంగం మధ్య సమన్వయ లోపంతో కరోనా మృతుల దహన సంస్కారాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల సాయం ఆర్థిక సాయం అందక పేదలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టి మృతుల కుటుంబాలకు అండగా నిలవాలన్నారు.కేంద్రం జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి రూ. 50 లక్షల బీమా సౌకర్యం కల్పించిందని,అదే విధంగా ఏపీ ప్రభుత్వం కూడా జర్నలిస్టులను కరోనా వారియర్స్ గా గుర్తించి వారికి బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని,ప్రస్తుత కరోనా తీవ్రత,థర్డ్ వేవ్ హెచ్చరికల నేపథ్యంలో తగినంత మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని,అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి కోవిడ్ బాధితులతో పాటు పేదల ఆకలి తీర్చాలని, కరోనా మందులు,ఆక్సిజన్ సరఫరా, ఆసుపత్రుల్లో బెడ్ల కేటాయింపుల్లో బ్లాక్ మార్కెట్ నిర్వహిస్తున్న వైసీపీ వారిపై చర్యలు తీసుకోవాలని,ఆనందయ్య మందు తయారీకి అవసరమైన వస్తువులను ప్రభుత్వం అందించి,ఆ మెడిసిన్ రాష్ట్రమంతా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని డా.చదలవాడ కోరారు.వినతిపత్రం సమర్పించిన వారిలో పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పార్లమెంట్ అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు,నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి విశ్వేశ్వరరావు,టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,వల్లెపు నాగేశ్వరరావు,మాజీ సంఘం డైరీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు బొడ్డపాటి పేరయ్య, మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, రొంపిచర్ల మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, మనుకొండ జాహ్నవి,మాజీ కౌన్సిలర్ గడ్డం కరిముల్లా,కొర్నెపాటి సంజీవరావు, ముప్పాళ్ల నాగేశ్వరరావు, కడియాల తాండవ కృష్ణ, బడే బాబు,గూడూరు శేఖర్,యాడ్స వాలి,కొల్లి ఆంజనేయులు,మొహమ్మద్ రఫీ, ములకలూరు పుల్లయ్య, బంగారం, గాడిపత్తి సురేష్,కాంద్రతి సాంబయ్య, తిరుమలశెట్టి నరసింహారావు, మబు,సైదవాలి, సుభాని, నరసింహారావు పాల్గొన్నారు.




## వైద్యులపై, వైద్యసిబ్బందిపై, భౌతిక దాడులకు పాల్పడటం చాలా బాధాకరం

**- చీరాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన**

చీరాల(ఒంగోలు) : వైద్యులపై, వైద్యసిబ్బందిపై, వైద్యశాలలపైనా భౌతికదాడులకు పాల్పడటం చాలా బాధాకరమని, చీరాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ భవానీ ప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అమృతపాణి లుఅన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చీరాలలో స్థానిక డాక్టర్లు శుక్రవారం వైద్యులమీద, వైద్యశాలలపైనా జరుగుతున్న దాడులకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చీరాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తమ ప్రాణాలకు సైతం తెగించి ఎంతోమందికి వైద్యం చేస్తున్నామని, దేశవ్యాప్తంగా కోవిడ్ కి చికిత్సచేస్తూ చాలామంది వైద్యులు మృతిచెందారని చెప్పారు. కొంతమంది చివరిక్షణాల్లో వైద్యశాలలో చేరి చనిపోతున్నారని, అది డాక్టర్ల పొరపాటు వల్లే చనిపోయారని భావించి వైద్యులపై, వైద్యసిబ్బందిపై, వైద్యశాలలపైనా భౌతికదాడులకు పాల్పడటం చాలా బాధాకరమని అన్నారు.వైద్యులపైన, వైద్యశాలలపైనా భౌతిక దాడులకు పాల్పడితే, నాన్ బెయిలబుల్ కేసులు నమోదుచేస్తామని, ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించినా, ఆ ఉత్తర్వులు ఇంకా అమలులోకి రాలేదని తెలిపారు.తాము కూడా మనుషులమే అని, తమకూ కుటుంబాలు ఉన్నాయని, తాము ప్రాణం పోసే వైద్యులమే కానీ ప్రాణం తీసే రాక్షసులం కాదని తెలిపారు. రోగులు ఈ విషయం అర్థం చేసుకోవాలని, ప్రభుత్వం తమకు తగు భద్రత కల్పించాలని, డాక్టర్ భవాని ప్రసాద్ కోరారు. డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అమృతపాణి తదితరులు మాట్లాడారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ.యువనేత కరణం.వెంకటేష్



చీరాల(ఒంగోలు) : చీరాల మండలం దండుబాట రోడ్డు నందు, లక్ష్మీ దేవి అమ్మవారి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవానికి, ప్రకాశం జిల్లా వైఎన్ఆర్సీవీ . యువనేత కరణం.వెంకటేష్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆయన వెంట చీరాలమున్సిపల్‌చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. చీరాల మున్సిపాలిటీపరిధిలోని 24వవార్డు నందు షార్ట్‌సర్క్యూట్ అయ్యి ఇల్లుకాలిపోగా, బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నిత్యవసర వస్తువులను, స్థానిక ప్రభుత్వ అధికారులు, నాయకులతో కలిసి, వైఎస్ఆర్ సిపి యువనేత కరణం వెంకటేష్ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బోనీగల.జైసన్‌బాబు, వార్డుకౌన్సిలర్ లు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా విధానం - మోడీ ప్రభుత్వ పడగ నీడ



సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలన్న రాజ్యాంగ లక్ష్యానికి, 2009 విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఈ విధానం ఉంది. 5వ తరగతి వరకూ చదివే పిల్లలకు స్కూలు ఒక కి.మీ. దూరం లోపు ఉండాలని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తోంది. కాని రాష్ట్ర ప్రభుత్వం 3వ తరగతి నుండే పిల్లలను దూరంగా ఉండే స్కూళ్ళకు పంపాలని ప్రతిపాదిస్తోంది. మోడీ ప్రభుత్వం ఈ కరోనా సంక్షోభ కాలంలోనే తన హిందుత్వ ఎజెండాను వేగంగా, ఏక పక్షంగా దేశం మీద రుద్దుతోంది. అందులో భాగంగానే విద్యా విధానంలో తీవ్రమైన మార్పులను సూచిస్తూ ఏప్రిల్ లో రాష్ట్రాలకు సర్క్యులర్ జారీ చేసింది. ఆ తర్వాత కేంద్ర విద్యామంత్రి నేరుగా రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జాబితాలో వున్న విద్యా రంగం మీద మోడీ పెత్తనం ఏమిటని అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలు ఈ నూతన విద్యావిధానాన్ని తమ రాష్ట్రాల్లో అమలు చేసేది లేదని బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా దీని అమలుకు ఇంకా పూనుకోలేదు. కాని జగన్ ప్రభుత్వం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్టు కనపడుతోంది. కేంద్ర విధానం ప్రకారం రానున్న విద్యా సంవత్సరం నుండే మార్పులు అమలు చేస్తామంటూ తన సర్క్యులర్‌లో సూచించింది. విద్యా విధానంలో మార్పులు, చేర్పులు చేయాలంటే ఎంతో మేధోమథనం జరగాలి. విద్యా రంగ మేధావులు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, స్కూలు కమిటీలతో చర్చించాలి. వారి సలహాలు తీసుకోవాలి. కాని అదేమీ లేకుండానే అమలుకు తొందర పడుతోంది రాష్ట్ర ప్రభుత్వం.

ప్రాథమిక విద్యా వ్యవస్థపై దాడి

పాఠశాల పూర్వ విద్య (ప్రీ-ప్రైమరీ) ప్రవేశ పెడతామంటూ ఆ పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను దెబ్బ తీయడం ఈ సర్క్యులర్ లోని ప్రధాన అంశం. ప్రాథమిక విద్యను రెండుగా విభజిస్తారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులను హైస్కూళ్ళకు, యు.పి స్కూళ్లకు తరలిస్తారు. 1, 2 తరగతుల పిల్లలను ఫౌండేషన్ స్కూళ్లలో పెడతారు. ఒకటవ తరగతి కన్నా ముందు రెండేళ్ళు పాఠశాల పూర్వ విద్య ఇక్కడ నేర్పుతారు. ప్రస్తుతం ఉన్న 34 వేల ప్రాథమిక పాఠశాలలు ఇకముందు వుండవు. ఊరి బడికి దూరం చేసి పిల్లలను మరో ఊరు నడిపిస్తారా ?

3, 4, 5 తరగతులు చదివే చిన్న పిల్లలు రోజూ 3 కి.మీ నుండి 6 కి.మీ దూరంలో వుండే హైస్కూలుకు నడిచి వెళ్లి రాలేరు. అక్కడక్కడా 8, 10 కిలో మీటర్ల దూరం ఉంది. గిరిజన గ్రామాలలో హైస్కూళ్ళు ఇంకా ఎక్కువ దూరమే ఉంటాయి. గతంలో 5వ తరగతి వరకు గ్రామాల్లో పెట్టింది విద్యను పిల్లలకు చేరువ చేయడానికే. ఇప్పుడు దానికి పూర్తి వ్యతిరేక దిశలో జగన్ ప్రభుత్వం ఆలోచిస్తోంది. సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలన్న రాజ్యాంగ లక్ష్యానికి, 2009 విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఈ విధానం ఉంది. 5 వ తరగతి వరకూ చదివే పిల్లలకు స్కూలు ఒక కి.మీ. దూరం లోపు ఉండాలని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తోంది. కాని రాష్ట్ర ప్రభుత్వం 3వ తరగతి నుండే పిల్లలను దూరంగా ఉండే స్కూళ్ళకు పంపాలని ప్రతిపాదిస్తోంది.

కార్పొరేట్ స్కూళ్ళకు పంపేస్తారు లేదా బడి మాన్పించేస్తారు

లేచిన దగ్గర నుండి పని చేస్తే తప్ప గడవని పేద జనం పిల్లలను రోజూ బడిలో దింపి తీసుకురాలేరు. వందల రూపాయలు ఇచ్చి ఆటో పెట్టుకోవాలి. డబ్బులు పెట్టలేని వారు బడి మాన్పించేస్తారు. ఇదే అదనుగా కార్పొరేట్ స్కూళ్లు గ్రామాలకు బస్సులు పంపి పిల్లలను తమ స్కూళ్ళకు పట్టుకుపోతాయి. దానివలన ప్రభుత్వ స్కూళ్ళలో పిల్లలు తగ్గితే వాటిని మూసేస్తారు. విద్యను ప్రైవేటుపరం చేసే లక్ష్యం దీని వెనుక కనిపిస్తోంది.

గిరిజన ప్రాంత అనుభవం ఏం చెప్తోంది ?

చంద్రబాబు ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో జీవికె పాఠశాలలలో చదువుతున్న 3, 4 తరగతులు చదువుతున్న పిల్లలను హాస్టళ్లు ఉన్న స్కూళ్లకు తరలించారు. తల్లిదండ్రులకు దూరమై పిల్లలు బడి మానేశారు. కొన్ని గ్రామాల్లో గిరిజన సంఘం, యుటిఎఫ్ కృషి వలన, తల్లిదండ్రుల వ్యతిరేకత వలన పిల్లలను తరలించలేకపోయారు. ఆ గ్రామాల్లో డ్రాపవుట్లు లేవు. ఇంత స్పష్టమైన అనుభవం వున్నా అదే తప్పు రాష్ట్రం అంతా చేయడమెందుకు ?.

తెలుగు మీడియం - టీచర్ పోస్టులు రద్దు

ప్రభుత్వ సర్క్యులర్‌లో రెండు హైస్కూళ్ల మధ్య దూరం 5 కి.మీ లోపు ఉన్నట్లైతే ఏ మీడియంలో ఎక్కువ మంది పిల్లలు ఉంటే అదే మీడియం ఆ స్కూల్లో ఉంటుంది. రెండో మీడియం వారు పక్క స్కూలుకు పోవాలి. లేదా మీడియం మార్చుకోవాలి. ఈ షరతుతో తెలుగు మీడియం లేపేస్తారు. తెలుగులో బోధించే టీచర్లను ప్రస్తుతం సర్దుబాటు చేస్తారు. టీచర్ పోస్టులు మాత్రం శాశ్వతంగా రద్దు చేస్తారు.

మన తెలుగుకేమిటి ఈ అరిష్టం ?

ప్రతి జాతి తన భాషను ఇంగ్లీషు ముప్పు నుండి రక్షించుకొంటున్నది. మన తెలుగుకేమిటి ఈ అరిష్టం? ఒకవైపు హిందీ రుద్దేద్దామని బిజెపి ప్రయత్నిస్తుంటే జగన్ మోహన్ రెడ్డి ఇంగ్లీషు రుద్దేస్తున్నారు. రవీంద్రనాథ్ టాగూర్, గురజాడ, గాంధీ, నెహ్రూ అందరూ మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీషు నేర్చుకున్నారు. అంతే తప్ప ఇంగ్లీషు మీడియంలో చదువుకోలేదు. జగన్‌కు తెలియదా? లేక కార్పొరేట్ ప్రభావమా?

టీచర్ పోస్టుల కోసం ఎదురు చూసే యువతకు నిరాశే

డిఎస్‌సి కొన్నేళ్ళుగా రాజకీయ హామీ అయ్యింది. టీచర్ కావాలనే ఆశతో ఉన్న యువతను, వారి తల్లిదండ్రులను ఓట్లు కోసం మోసం చేసే పావు అయ్యింది. చంద్రబాబు ఊరించి ఊరించి చివరలో ఒకసారి డిఎస్‌సి వేశారు. జగన్ ప్రభుత్వం టెట్ పెట్టేస్తాం, డిఎస్‌సి వేసేస్తామని ప్రకటనల మీద ప్రకటనలే తప్ప చేయడం లేదు. ఫౌండేషన్ స్కూళ్ళలో టీచర్లతోనే గాక వాలంటీర్లుతో కూడా చదువు చెప్పించుకోవచ్చు. స్వచ్ఛంద సంస్థలకూ అప్పచెప్పవచ్చు. ఇక టీచరు పోస్టుల భర్తీ అవసరం ఏముంది? అందుకే జగన్ డిఎస్‌సి వేయడం లేదు.

బాధ్యత నుండి తప్పుకుంటున్న ప్రభుత్వం

1, 2 తరగతులను, ఐదేళ్ళ వయస్సున్న పిల్లలను కలిపి 18 వేల ఫౌండేషన్ స్కూళ్లుబీ మూడు, నాలుగ్గేళ్ళ పిల్లలను ప్రీప్రైమరీ - 1, 2గా విభజించి, 5 ఏళ్ళ పిల్లలనూ జోడించి 16 వేల పాఠశాలలు మరో కేటగిరీబీ ఇందులో 16 వేల అంగన్‌వాడీ కేంద్రాలు కలిపేస్తారు. ఇవి గాక 3, 4 ఏళ్ళ పిల్లలను 31 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ - 1, 2 గా నడుపుతారు. ఈ మూడింటినీ ఏదో సొసైటీకి అప్పచెప్తారు. 34 వేల మంది టీచర్లను, 16 వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలను సొసైటీలకు పంపేస్తారు. ఇప్పుడున్న 11 వేల హైస్కూళ్ళు మాత్రమే ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతాయి. దాదాపు 70 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దవుతాయి.

పార్టీల సమస్య కాదు-ప్రజల సమస్య-కలిసి పోరాడాలి

మోడీ విద్యా విధానం వలన విద్యా బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవడం...3, 4, 5 తరగతుల పిల్లలను కిలోమీటర్ల దూరం నడిపించడం, తల్లిదండ్రులను వేధించడం, యువతకు టీచర్ అవకాశం లేకుండా చేయడం తప్ప ప్రయోజనం ఏముందో చెప్పండి? మోడీ మెప్పు కోసం రాష్ట్రం హక్కును వదిలేసి ప్రజలకు అన్యాయం చేయొద్దని, పిల్లలకు, యువతకు, తెలుగు భాషకు అన్యాయం చేయొద్దని రాష్ట్ర ప్రజలమంతా కలిసి పోరాడదాం. ఇది ప్రజల సమస్య. రాజకీయ అభిమానాలను పక్కన పెట్టి ఒక్కటిగా అందరూ ఉద్యమించాలి.



# బుల్లి తెర.. ఓటీటీ పై ఒకేసారి నాగార్జున సందడి

అక్కినేని నాగార్జున వరుసగా సినిమాలు చేస్తూ మరో వైపు బుల్లి తెరపై బిగ్ బాస్ షో ను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. ఈయన బుల్లి తెర తో పాటు ఓటీటీ ఎంట్రీకి కూడా సిద్దం అవుతున్నట్లుగా సమాచారం అందుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే నెలలో ఓటీటీ కి సంబంధించిన ఒక షో ను నాగార్జున అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఆ షో ఏంటీ అనే విషయమై ఒకటి రెండు వారాల్లో క్లారిటీ ఇవ్వబోతున్నారు. నాగార్జున గతంలో వెబ్ సిరీస్ ల్లో నటించేందుకు ఆసక్తిగా ఉన్నట్లుగా ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఓటీటీ షో కనుక ఇండస్ట్రీ వర్గాల్లో కూడా ఆసక్తి నెలకొంది.వైల్డ్ డాగ్ సినిమా తర్వాత నాగార్జున ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. అది మాత్రమే కాకుండా నాగార్జున నుండి చాలా రోజులుగా అక్కినేని అభిమానులు ఎదురు చూస్తున్న బంగార్రాజు సినిమా కూడా రూపొందుతుంది. మరో వైపు సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో బిగ్ బాస్ మొదలు అవ్వబోతుందని అంటున్నారు. ఈ సమయంలో ఓటీటీ షో అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో అక్కినేని అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.నాగార్జున బిగ్ బాస్ సీజన్ 5 కు హోస్ట్ అంటూ ఇప్పటికే స్టార్ మా వర్గాల ద్వారా అనధికారిక సమాచారం అందుతోంది.



ఎప్పుడు షో ప్రారంభం అయినా ఆయన అందుబాటులోనే ఉంటాడని అంటున్నారు. ఇక నాగార్జున హోస్టింగ్ చేయబోతున్న కొత్త ఓటీటీ షో కూడా బిగ్ బాస్ షో కు సమాంతరంగానే ఉంటుందని కూడా టాక్ వినిపిస్తుంది. మొత్తానికి నాగార్జున ఒకే సారి బుల్లి తెర మరియు ఓటీటీ స్క్రీన్ పై సందడి చేయబోతున్నాడు.

# నాని ప్రయోగం కోసం నలుగురు ముద్దుగుమ్మలు



నాని హీరోగా వరుసగా చిత్రాలు చేస్తూనే మరో వైపు తన బ్యానర్ లో సినిమా లను కూడా నిర్మిస్తూ ఉన్నాడు. కమర్షియల్ సినిమా లు కాకుండా మంచి కంటెంట్ ఓరియంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ అభిరుచి కలిగిన నిర్మాతగా పేరు దక్కించుకున్నాడు. నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ లో మొదటగా 'అ!' సినిమా వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా కు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత హిట్ సినిమా ను కూడా నిర్మించిన నాని సక్సెస్ దక్కించుకున్నాడు. ఇక ప్రస్తుతం తన సోదరి దర్శకత్వంలో 'మీట్ క్యూట్' అనే ప్రయోగాత్మక సినిమాను నిర్మిస్తున్నాడు.మీట్ క్యూట్ సినిమా ను ఇటీవలే పట్టాలెక్కించారు. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమా లో ఏకంగా నలుగురు ముద్దుగుమ్మలు కనిపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. నలుగురు హీరోయిన్స్ లో ఇద్దరు నోటెడ్ హీరోయిన్స్ ను తీసుకుని ఇద్దరిని కొత్త వారిని తీసుకునే అవకాశం ఉందంటున్నారు. ఇటీవలే నాని టీమ్ కాజల్ అగర్వాల్ ను ఈ సినిమా కు గాను సంప్రదించారట. పాత్ర మరియు కథ నచ్చడంతో వెంటనే ఆమె నటించేందుకు ఒకే చెప్పినట్లుగా సమాచారం అందుతోంది.కాజల్ తో పాటు ఈ సినిమా లో మరో కీలక పాత్రలో నివేదా థామస్ ను కూడా ఎంపిక చేసే అవకాశం ఉందంటున్నారు. త్వరలోనే ఈ విషయమై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరో ఇద్దరు ఎవరు హీరోయిన్స్ విషయంలో కూడా ఒక నిర్ణయానికి వచ్చారని.. త్వరలోనే నలుగురు ముద్దుగుమ్మల పేర్లను ప్రకటించడంతో పాటు వారితో షూటింగ్ ను మొదలు పెట్టే అవకాశం ఉందంటున్నారు. ఓ విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ సినిమా కమర్షియల్ గా కాకుండా నాని బ్యానర్ కు మంచి పేరు తెచ్చి పెడుతుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మోహన్ లాల్ 'మరక్కార్' న్యూ రిలీజ్ డేట్ ఖరారు..!

మలయాళం సూపర్ స్టార్ మోహన్ లాల్ నుండి దీర్ఘకాలంగా విడుదల కాకుండా ఉన్నటువంటి చిత్రం మరక్కర్ అరబికడలింటే సింహం(తెలుగులో మరక్కార్ అరేబియా సముద్ర సింహం). తాజాగా ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ బయటికి వచ్చింది. ఈ సినిమా ఆగస్టు 12న ఓనం ఫెస్టివల్ సందర్భంగా థియేటర్లలోకి రానుంది. స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన మరక్కర్ చిత్రం 16వ శతాబ్దం నేపథ్యంలో కొనసాగే హిస్టోరికల్ వార్ డ్రామా. ఈ చిత్రం గతేడాది మార్చి 26న విడుదల కావాల్సి ఉంది. కానీ కరోనా మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చింది.ఈ యుద్ధనాటక చిత్రం విడుదల కాకముందే మూడు జాతీయ అవార్డులను గెలుచుకుంది. కొంతకాలంగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. మరక్కార్ ఈ ఏడాది మే 13న మాలిక్తో కలిసి విడుదల కావాల్సింది. అయితే కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ కారణంగా మరోసారి విడుదల వాయిదా పడింది. సుధీర్ఘ చర్చల తరువాత జూన్ 18న అంటే ఈరోజు మరక్కార్ మూవీ న్యూ రిలీజ్ డేట్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు మోహన్ లాల్. మొత్తానికి మరక్కర్ ఓనం పండుగ సందర్భంగా ఆగస్టు 12న థియేటర్లలో విడుదల కానుందని పోస్టర్ కూడా రిలీజ్ చేశారు మేకర్స్.మోహన్ లాల్ మలయాళంలో పోస్ట్ చేస్తూ.. "రాబోయే ఆగస్టు 12న ఓనం ఫెస్టివల్ సందర్భంగా 'మరక్కర్ అరేబియా సముద్ర సింహం' మూవీని మీ ముందుకు తీసుకురావడానికి మేము ఎదురు చూస్తున్నాం. మీ ప్రార్థనలు అలాగే మద్దతు ద్వారా ఇది సాధ్యం కాబోతుంది." అంటూ చెప్పుకొచ్చాడు. ఈ సినిమాను ప్రియదర్శిన్ తెరకెక్కించగా.. ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించారు. ఈ చిత్రానికి 2019లోనే సెన్సార్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ పొందింది. అందుకే 2019 జాతీయ చలన చిత్ర అవార్డులకు ఎంపికైంది.ఆ విధంగా ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ బెస్ట్



స్పెషల్ ఎఫెక్ట్స్ మరియు బెస్ట్ కాస్ట్యూమ్ విభాగాలలో నేషనల్ అవార్డులు గెలుచుకుంది. నేవీ కమాండర్ కుంజలి మరక్కర్ కథ ఆధారంగా మరక్కర్ తెరకెక్కింది. ఈ చిత్రంలో మోహన్ లాల్ తో పాటు మంజు వారియర్ కీర్తి సురేష్ - ప్రణవ్ మోహన్ లాల్ - అర్జున్ సర్జా - సునీల్ శెట్టి - ప్రభు - సిద్దిక్ - నేదుముడి వేణు కీలకపాత్రల్లో నటించారు. ఇప్పటివరకు 100కోట్లు పైగా బడ్జెట్ పెట్టి నిర్మించిన మలయాళం చిత్రం ఇదే అంటూ టాక్ నడుస్తుంది. చూడాలి మరి ఆగష్టు 12న మోహన్ లాల్ మరక్కార్ గా ఎలాంటి రికార్డులు సృష్టిస్తారో..!

# విజయ్ అవైటెడ్ ఫస్ట్ లుక్ కి డేట్ అండ్ టైం ఫిక్స్..!



ఇళయ థలపతి విజయ్ జోసెఫ్ హీరోగా ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే.. అలాగే ఈ చిత్రంలో విజయ్ సరసన స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే నటిస్తుంది. మరి ఇదిలా ఉండగా విజయ్ కొత్త సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ వస్తుంది అంటే అది నమోదు చేసే ఇంపాక్ట్ నే సోషల్ మీడియాలో వేరే స్థాయిలో ఉంటుంది.మరి ఇప్పుడు మరోమారు సోషల్ మీడియాను స్టన్ చెయ్యడానికి విజయ్ సిద్ధం అయ్యిపోయాడు. తాను నటిస్తున్న 65వ చిత్రం తాలూకా మోస్ట్ అవైటెడ్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ కు డేట్ అండ్ టైం ఫిక్స్ అయ్యిపోయాయి. మరి ఈ జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా వస్తుంది అనుకున్నా అంతకు ముందు రోజే ఈ ట్రీట్ రావడం కన్ఫర్మ్ అయ్యింది.మరి లేటెస్ట్ అప్డేట్ ప్రకారం జూన్ 21న సాయంత్రం 6 గంటలకే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ అండ్ టైటిల్ రివీల్ చెయ్యనున్నట్టుగా ఈ చిత్ర యూనిట్ కన్ఫర్మ్ చేసేసారు. మరి ఫస్ట్ పోస్టర్స్ లో విజయ్ కు భారీ రికార్డులే ఉన్నాయి మరి ఈ చిత్రం ఫస్ట్ లుక్ ఏ రేంజ్ కి వెళ్తుందో చూడాలి.

# అగ్రదర్శకుడికి కమెడియన్ షాక్.. కోట్లల్లో నష్టం

దక్షిణాదిలో అగ్ర దర్శకుడిగా 'శంకర్'కు పేరుంది. అతడి సినిమాల్లో సామాజిక అంశాలపై చక్కటి మెసేజ్ ఇస్తుంటారు. ఇప్పటికీ అగ్రహీరోలు ఆయన చిత్రాల్లో నటించడానికి క్యూ కడుతుంటారు. అయితే శంకర్ ఎప్పుడూ వినూత్నంగా ట్రై చేస్తుంటారు.ఈ క్రమంలోనే 'పులికేశి' అనే రాజు కథను కమెడియన్ వడివేలుతో కలిసి తీశాడు. ప్రముఖ టాప్ కమెడియన్ అయిన వడివేలును హీరోగా పెట్టి తీశాడు. సినిమా బంపర్ హిట్ అయ్యింది. ఈ చిత్రం విజయవంతం కావడంతో అదే టీంతో హింసై అరసన్ 24 ఆమ్ పులికేసి సీక్వెల్ ను నిర్మించాలని దర్శకుడు శంకర్ భావించాడు.అయితే షూటింగ్ కూడా మొదలుపెట్టారు. షూటింగ్ కొంత భాగం పూర్తయిన తర్వాత కథలో మార్పులు చేశారంటూ నటుడు వడివేలు షూటింగ్ లో పాల్గొనడానికి నిరాకరించాడు. దీంతో దర్శకుడు శంకర్ కు కమెడియన్ వడివేలుకు మధ్య విభేదాలు తలెత్తాయి. నిర్మాతల మండలిలో ఫిర్యాదుల వరకు వెళ్లింది.వడివేలు కారణంగా తనకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లిందని దర్శకుడు శంకర్ ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత వడివేలు నటనకు దూరమయ్యారు. పలుమార్లు నిర్మాతలు వీరిద్దరి మధ్య



వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు.తాజాగా వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ సంస్థ అధినేత బసరి గణేషఊ వీరిద్దరితో చర్చలు జరిపి సయోధ్య కుదిర్చారు. దర్శకుడు శంకర్ కు నష్టపరిహారం చెల్లించడానికి నటుడు వడివేలు సమ్మతించాడు. దీంతో త్వరలోనే పులికేసి చిత్రం సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం.

# ఇండియాలోనే మోస్ట్ బిజీ యాక్టర్ ఈయన

హీరోలు ఈ మధ్య కాలంలో ఒక సినిమా తర్వాత ఒకటి అన్నట్లుగా చేస్తూ వస్తున్నారు. కొద్ది మంది మాత్రం ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ ఉన్నారు. ఒకే సమయంలో రెండు మూడు సినిమాలు చేస్తూ ఉన్న హీరోలు అతి తక్కువ మంది ఉన్నారు. ఇక క్యారెక్టర్ ఆర్టిస్టు అయినా కూడా అయిదు నుండి పది సినిమాలు ఒకే సారి చేస్తారు. ఇక విలన్ పాత్రల్లో నటించే వారు కూడా అంతకు మించి ఎక్కువ సినిమాలు చేయలేరు. ఇక హీరోయిన్స్ అయితే ఒకే సారి అయిదు ఆరు సినిమాలు చేయగలరు. కాని ఒకేసారి పాతిక ప్రాజెక్ట్ లు చేస్తున్న స్టార్ మాత్రం ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ఏ ఒక్కరు లేకపోవచ్చు.ప్రస్తుతం తమిళం.. తెలుగు.. హిందీ ఇంకా ఇతర భాషల్లో కూడా విజయ్ సేతుపతి సినిమాలు చేస్తున్నాడు. పదుల సంఖ్యలో సినిమాలు మేకింగ్ దశలో ఉన్నాయి. కొన్ని చర్చల దశలో ఉన్నాయి. సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్ లు కూడా ఈయన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. టీవీ షో లు వెబ్ షో లు ఇలా అన్ని కలిపి విజయ్ సేతుపతి చేతిలో ఏకంగా పాతిక ప్రాజెక్ట్ లు ఉన్నాయి. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఏ స్టార్ హీరో కాని నటుడు కాని హీరోయిన్ కాని ఒకే సమయంలో ఇన్ని ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నదే లేదు.విజయ్ సేతుపతి ప్రస్తుతం కొన్ని సినిమాలను కూడా సొంతంగా



నిర్మిస్తున్నాడు. ఆయన తాను నటిస్తున్న సినిమాలకు కాకుండా ఇతర సినిమా లకు కూడా రచన సహకారం అందిస్తూ ఉంటాడు. మొత్తానికి విజయ్ సేతుపతి సినిమాకు సంబంధించిన అన్ని విభాగాలపై పట్టు సారించడంతో పాటు నటుడిగా ఇండియాలోనే ఏ నటుడు చేయనన్ని సినిమాలు ఒకే సారి చేస్తూ అరుదైన రికార్డున సొంతం చేసుకున్నాడు.

# మోస్ట్ వెయిటెడ్ మూవీ స్ట్రీమింగ్ షురూ

కరోనా కారణంగా థియేటర్లు పూర్తి స్థాయిలో రన్ కాని కారణంగా ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ ద్వారా విడుదల అవుతున్నాయి. గత ఏడాది విద్యాబాలన్ నటించిన సినిమా శకుంతల దేవి అమెజాన్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విద్యా బాలన్ నటించిన మరో లేడీ ఓరియంటెడ్ మూవీ షేర్ని కూడా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అమెజాన్ ప్రైమ్ లోనే ఈ సినిమా ను నేటి నుండి స్ట్రీమింగ్ మొదలు పెట్టారు.



విద్యా బాలన్ ఫారెస్ట్ ఆఫీసర్ గా కనిపించిన ఈ సినిమా కు పాజిటివ్ రెస్పాన్స్ మొదలు అయ్యింది.అమెజాన్ ప్రైమ్ ద్వారా ఇప్పటికే చూసిన నెటిజన్స్ మరియు ఇండస్ట్రీ వర్గాల వారు ప్రశంసలు కురిపిస్తూ ఉన్నారు. విద్యా బాలన్ నటనతో పాటు అమిత్ వి. మసూర్కర్ దర్శకత్వం చాలా బాగుందంటూ అభినందిస్తున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన విషయాలు నెట్టింట ట్రెండ్డింగ్ అవుతున్నాయి. మోస్ట్ వెయిటెడ్ మూవీ అయిన షేర్ని కథనం చాలా ఇంట్రెస్టింగ్ గా సాగింది. సింపుల్ కథ అయినా కూడా దర్శకుడు ఆ కథను నడిపిన తీరు బాగుందంటూ టాక్ వినిపిస్తుంది.విద్యా బాలన్ మరోసారి తన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమా థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఉంటే కోట్ల వసూళ్లను సాధించేది అంటూ ట్రేడ్ నిపుణులు కూడా అంటున్నారు. విద్యా బాలన్ తో పాటు ఈ సినిమా లో విజయ్ రాజ్ మరియు నీరజ్ కబీ లు కీలక పాత్రలో నటించారు. విద్యా బాలన్ లుక్ తో పాటు ఆమె ఎమోషనల్ సీన్స్ లో నటించిన తీరు గురించి నెట్టింట ప్రస్తుతం చర్చ జరుగుతోంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com